

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

పొగాకుకు పుష్కలంగా ఉంటే బంగారం పండించే రైతులు ఉన్నప్పటికీ, పోలవరం పూర్తయితే గోదావరి నీరు రాయలసీమకు తీసుకు రావాల్సిన బాధ్యత ఉంది. అందుకోసం కృష్ణ గోదావరి అనుసంధానం చేశాం. భవిష్యత్తులో పెన్నాను అనుసంధానించాలన్న కాంక్ష నాది. దీంతో రాష్ట్రంలో పొలాలు, తాగునీటి కొరత సంపూర్ణంగా నివారించొచ్చు. -నారా చంద్రబాబునాయుడు



**మే 1న ఇళ్ళవద్దనే పింఛన్లు ఇవ్వాలి: ఉమా డిమాండ్** 11



## చంద్రబాబుకు శుభాకాంక్షల వెల్లువ

అభివృద్ధి ప్రదాత, రాజకీయ దార్శనికుడైన తెలుగుదేశం అధినేత చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా పండుగలా సాగాయి. నాలుగు పదులు దాటిన రాజకీయ అనుభవమున్న దేశంలోని రాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల్లో ప్రాముఖ్యత సంతరించుకున్న ముఖ్యులు పోస్టు, ఎక్స్ (ట్విటర్) వేదిక ద్వారా అభినందన శుభాకాంక్షలు తెలిపి.. మహానేతపై తమ ప్రేమాభిమానాలు చాటుకున్నారు. వీరిలో ప్రధాని నరేంద్రమోదీ, మెగాస్టార్ చిరంజీవి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, వివిధ రాజకీయ పార్టీల నేతలు, ముఖ్యులు ఉన్నారు. ఇక రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్లు, ముఖ్యులు, ఎన్నికల అభ్యర్థులు, గ్రామస్థాయి పార్టీ శ్రేణుల వరకూ ఎక్కడికక్కడ కేకులు కట్‌చేసి, పార్టీ కార్యాలయాలు, శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ అధినేత పుట్టినరోజును పండుగలా జరుపుకున్నారు. చిత్తూరు జిల్లా ఎన్నికల ప్రచారంలో ఉన్న చంద్రబాబు గూడూరులో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. తెలుగు ఆడపడుచుల సమక్షంలో తన పుట్టిన రోజును జరుపుకోవడం విశేషం.

(పూర్తి కథనాలు లోపలి పేజీల్లో)



# జనాగ్రహానికి.. జగన్ బూడిదే



- మే 13నాటి ఎన్నికలతో వైసీపీ మాయం
- పేదల సంక్షేమంపై పగబట్టిన ద్రోహి జగన్
- వాళ్లది క్లాస్ వార్ కాదు... పక్కా క్యాష్ వార్
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
- అవినీతి సంపదతో కాకాణి బలిసిపోయాడు..
- అవినీతిపై పోరాటంతో సోమిరెడ్డి బక్కచిక్కాడు
- కూటమితో సుస్థిర అభివృద్ధికి నాంది పూరీ
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన
- సర్వేపల్లి ప్రజాగళం సభలో చంద్రబాబు

ఎంతోకాలం బానిస భోగాభోగాలుంటున్నారు. అంతకుమించి జగన్ ప్రభుత్వంపై జనం ద్వేషిస్తున్నారు. ఇన్నాళ్ళకూ జగన్ సర్కారు మునిగిపోతుంది. జగనాసుర పథకం దిక్కైపోతూ మే 13. జరిగితే వైసీపీ సర్కారు కూలిపోతుంది. సమైక్యాంధ్ర పూర్తి వైభవాన్ని సంతరించుకునే దిశగా రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమం మొదలవుతుంది. విధ్వంస పాలకుడిని ఓడించాలని ప్రజలను చైతన్యపర్చడానికే ప్రజాగళంతో మీముందుకు వస్తున్నా. 2



**టీడీపీ.. మీ పుట్టినిల్లు!**
గూడూరు మహిళలతో ముఖాముఖిలో చంద్రబాబు 3

**దళిత ద్రోహి జగన్**
సత్యవేడు ప్రజాగళంలో నిప్పులు చెరిగిన చంద్రబాబు 4



బొండా అక్రమ అరెస్టుకు
## పోలీసుల కుట్ర
సీఈవోకు వర్ల రామయ్య లేఖ 12

గులకరాయి కేసులో బొండాను
## ఇరికించే యత్నం
సీఈవోకి మాజీ ఎంపీ కనకమేడల లేఖ 12

కాపులపై..
## జగన్ కక్షగట్టాడు
ధ్వజమెత్తిన చినరాజప్ప, గంటా, నిమ్మల 12

"చంద్రబాబు పాలనలో మైనారిటీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. ముస్లిం అభ్యున్నతికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారు. జగన్ పాలనలో ముస్లింలకు జరుగుతోన్న అన్యాయం మాటల్లో చెప్పలేము. ఇదేనా ప్రవేశపెట్టిన పథకాలు రద్దు చేయడం ఒక అన్యాయమైతే, మైనారిటీల మానసిక స్థైర్యం దెబ్బతీసేలా ప్రభుత్వ విధానం ఉండటం మరో అన్యాయం. మైనారిటీలపై వైసీపీ నేతల వేధింపులు, దాడులకు అంతేలేకుండా పోయింది. ముస్లింల భాగస్వామ్యంతోనైనా మరోసారి మనం చంద్రబాబును గెలిపించుకోవాలి. మతసామరస్యానికి ఆయనే మారుపేరన్నది గుర్తు."



## చంద్రబాబు పాలనలో ముస్లింలకు పెద్దపీట 6

కుప్పం ముస్లిం మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి



## అంతరిక్షానికి వెళ్లాలన్నా అతివకే సాధ్యం 7

ప్రజాతీర్పుల్లోనూ నిండు నూరేళ్లు చంద్రబాబు సేవలు
తాడేపల్లి స్త్రీశక్తి డ్వాక్రా మహిళలతో నారా బ్రాహ్మణి

చైతన్యరథం




# జనాగ్రహానికి
# జగన్ బూడిదే

- మే 13నాటి ఎన్నికలతో వైసీపీ మాయం
- పేదల సంక్షేమంపై పగబట్టిన ద్రోహి జగన్
- వాళ్లది క్లాస్ వార్ కాదు... పక్కా క్యాష్ వార్
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
- అవినీతి సంపదతో కాకాణి బలిసిపోయాడు..
- అవినీతిపై పోరాటంతో సోమిరెడ్డి బక్కచిక్కాడు
- కూటమితో సుస్థిర అభివృద్ధికి నాది పూచీ
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన
- సర్వేపల్లి ప్రజాగళం సభలో చంద్రబాబు

[illegible]

జగన్ చెవిలో పువ్వులు పెట్టండి

[illegible]



[illegible]





- అతడు.. ముమ్మాటికీ సైకోనే
- దళిత సంక్షేమాన్ని దెబ్బకొట్టిన క్రూరుడు
- దళిత సమాజం ఆగ్రహానికి మాడిపోతాడు
- ప్రతి ఇంటా సంపద సృష్టించే బాధ్యత నాదీ
- సత్యవేడు అభివృద్ధికి కంకణం కట్టుకుంటా
- కూటమిని గెలిపించే బాధ్యత మీదే
- సత్యవేడులో చంద్రబాబు పిలుపు

# దళిత ద్రోహి జగన్



### దిగజారుడుతనమే అతని నైజం

### నీటి పథకాలకు పెన్నిధినవుతా

### అతడా.. సంక్షేమవాది?

### 'సూపర్' పథకాలతో బతుకులు బాగు



# చంద్రబాబు పాలనలో ముస్లింలకు పెద్దపీట

- వైసీపీ పాలనలో అడుగడుగునా అన్యాయమే
- ప్రశ్నిస్తే వేధింపులు, దాడులు
- యథేచ్ఛగా వక్ఫ్ భూముల కబ్జా
- చంద్రబాబును గెలిపించుకుంటేనే అభివృద్ధి, భద్రత, సంక్షేమం
- కుప్పంలో ముస్లిం మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి





[illegible]

### వేధింపులు, దాడులు

[illegible]

### మోసం చేసిన వైసీపీ

[illegible]

### చంద్రబాబు పాలనలో పలు పథకాలు

[illegible]

### ప్రజల కోసమే చంద్రబాబు తపన

[illegible]

### నేరాల్లో ప్రథమ స్థానం

[illegible]

### అధికార మదంతో హత్యలు

[illegible]

### చంద్రబాబును గెలిపించుకోవాలి

[illegible]

### అఖండ మెజారిటీ రావాలి: అమీనా రవినాయుడు

[illegible]

### చంద్రబాబుతోనే భవిష్యత్: ఖాదర్ బాషా

[illegible]

## చంద్రబాబుకు అండగా ఉండాలి: ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



[illegible]

# టీడీపీ జాతీయ కార్యాలయంలో
# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు భారీ కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతీయ రాజకీయ రంగంలో సుస్థిరమైన ప్రణాళిక, కార్యదీక్ష, ముందుచూపు కలిగిన అతి కొద్ది మంది నాయకుల్లో చంద్రబాబు నాయుడు ఒకరన్నారు. విజన్ 2020 పేరుతో నేడు ఇరు తెలుగు రాష్ట్రాలు సాధించిన అభివృద్ధికి ఎంతో బీజాలు వేసిన రాజకీయ మేధావి చంద్రబాబు. వెన్ను చూపని ధీరత్వమే 74ఏళ్ల వయస్సులోనూ అలుపెరుగని యోధుడిలా చంద్రబాబును ముందుకు నడుపుతోంది. ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు చేసిన కృషి, సేవలు వెలకట్టలేనివి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిదేళ్ల పరిపాలనలో, విభజిత నవ్యాంధ్రలో ఐదేళ్ల పాలనలో చంద్రబాబుకు ప్రత్యేకమైన స్థానం ఉంది. భారతదేశ చరిత్రలో ఏపీని అగ్రగామిగా నిలిపిన ఘనత చంద్రబాబుదే. కష్టం



సచివాలయంలో ఉన్న సర్వాంగాలు ఒక్కటు రేపులాటి ఒక కర్మయోగిలా కార్యాచరణతో ముందుకు సాగారు. అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణాలతో పాటు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారు.

పరిశ్రమలు పెట్టారు తీసుకొచ్చి లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారు. కానీ దురదృష్టవశాత్తు ఓ సైకో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడు. నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారు. మరో నెల రోజుల్లో చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావటం ఖాయం. త్వరలోనే రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు రానున్నాయని టీడీపీ నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మండలి మాజీ ఛైర్మన్ ఎం.ఎ షరీఫ్, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్ రామకృష్ణ, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ నేతలు నాదెండ్ల బ్రహ్మం,సయ్యద్ రఫీ,మన్నవ సుబ్బారావు, గురుమూర్తి, తాడిశెట్టి నరేంద్రబాబు, ఏవీ రమణ, పాతర్ల రమేష్, వల్లూరి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు విభాగంలో..



టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలు పార్టీ జాతీయ కార్యాలయంలోని సమాచార హక్కు విభాగంలో, తెలుగుదేశం పార్టీ పబ్లిసిటీ, సమాచార కమిటీ సభ్యులు కోపూరి గుణాకర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎం.ఎ షరీఫ్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. ఇంకా 20 సూత్రాల పథకం మాజీ ఛైర్మన్ సాయిబాబా, టీడీపీ లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గూడపాటి లక్ష్మీ నారాయణ, పాలా కిశోర్, ఐటీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ జనరల్ రేఖ, టీడీపీ ఇంచార్జి, రాష్ట్ర సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ సవిత, న్యాయవాదులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బీసీ సాధికార సమితి ఆధ్వర్యంలో..

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన వేడుకలు బీసీ సాధికార సమితి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గుంటూరు పార్లమెంటు బీసీ సాధికార సమితి సభ్యులు కొల్లూరు బాలకృష్ణ ఆధ్వర్యంలో మంగళగిరి పానకాల స్వామి దేవాలయం నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు వందకు పైగా బైకులతో ర్యాలీగా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం, బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి 75 కిలోల కేక్ కట్ చేశారు. రాష్ట్ర భాగ్యవిధాతలంటే అభివృద్ధి బాంధవుడు నారా చంద్రబాబు అధికారంలోకి రావాల్సిందేనని నేతలు పేర్కొన్నారు. రాష్ట్రం కోసం తపించే చంద్రబాబు లాంటి నాయకుణ్ని మళ్లీ గెలిపించుకోవడానికి అందరూ ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. కార్యక్రమంలో గోవాడ దుర్గారావు, నారా మధుసూదనరావుగౌడ్, అన్నం నాగరాజు, తాత కోటయ్య, కొల్లూరు వెంకట రామాంజనేయులు, చింతా వెంకటేశ్వర్లు, సింహాద్రి రామారావు, ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో

ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు పార్టీ జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గల్ఫ్ టీడీపీ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ, ఎన్నారై నాయకులు కే శేషుబాబు, కోమటి వెంకట్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పుడున్న విపత్కర పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వం రాష్ట్రానికి అవసరమని వారు అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తుందని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్లందరి ప్రజలు ఆశించిన విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్నారై టీడీపీ నాయకులు కే బుచ్చిరామ్‌ప్రసాద్, ఎంఎస్ఆర్ కిషోర్, అరవింద్ వేమూరి, బాలగుర్ల నాని, షేక్ నాగుల్ మీరా, బాలకృష్ణ, సుధాకర్, అనిల్, పాల్గొన్నారు.








# మీ బాధ్యత నాది

## - కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతలకు భువనమ్మ భరోసా -

- అంతా ఒక్కటిగా పనిచేయాలి, పసుపు జెండా ఎగరేయాలి
- కుప్పం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక
- సూపర్ సిక్స్‌పై విస్తృతంగా ప్రచారం చేయాలి
- నియోజకవర్గ ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులతో భువనేశ్వరి ముఖాముఖి







కుప్పం (చైతన్యరథం): కుప్పంలో చంద్రబాబు కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకుల మంచి చెడులు చూసుకునే బాధ్యత తాను తీసుకుంటానని నారా భువనేశ్వరి అన్నారు. ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి కుప్పం వచ్చి ఇక్కడి పరిస్థితులను చక్కదిద్దడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. కుప్పం నియోజకవర్గం ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులతో శనివారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో భువనేశ్వరి మాట్లాడుతూ కుప్పంలో ఏ ఒక్కరూ సమస్యలు ఎదుర్కోకూడదు, నాయకులు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడకూడదనేది మన లక్ష్యం అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర యువతకు 20లక్షల ఉద్యోగాలు తెచ్చేందుకు కృషి చేస్తారు. కుప్పం నియోజకవర్గానికి కూడా మంచి పరిశ్రమలు తెచ్చేందుకు చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి అయినా సరే కుప్పం యువతకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటాం. వైసీపీ పాలనలో పథకాలు పేపర్లు, ప్రకటనల్లో కనిపిస్తాయి...ఆచరణలో కనబడవు. చంద్రబాబు మహిళాభివృద్ధికి మరిన్ని మంచి పథకాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు.రానున్న కాలంలో కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్టు స్కూలు ఏర్పాటుకు అవకాశాలను పరిశీలిస్తామని భువనేశ్వరి హామీ ఇచ్చారు.

### టీడీపీ జెండా ఎగరేయాలి

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఎగరేయాలనేదే మన అజెండా కావాలి. చంద్రబాబును అక్రమ అరెస్టు చేసిన సమయంలో నేను చేసిన నిజం గెలవాలి కార్యక్రమంలో నాకు రాష్ట్రమంతా బ్రహ్మరథం పట్టారు. దానికి కారణం చంద్రబాబుపై పార్టీ కార్య కర్తలు, రాష్ట్ర ప్రజల్లో ఉన్న అభిమానం, గౌరవం. చంద్ర బాబును, లోకేష్‌ను, నన్ను టీడీపీ కార్యకర్తలు ఆదరిస్తున్న తీరును మేం జీవితాంతం గుర్తుపెట్టుకుం టాం. కుటుంబంలో భిన్నాభిప్రాయాలుంటాయి.. కానీ కుటుంబాన్ని ముందుకు నడపడంలో అందరూ ఏకమవుతారు. రానున్న ఎన్నికల్లో కుప్పం కుటుంబ సభ్యులంతా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఒక్కటై పనిచేయాలని భువనేశ్వరి కోరారు.

### కుప్పం కోసం ప్రత్యేక మేనిఫెస్టో

నేను టీడీపీ కార్యకర్తల్లో ఒక కార్యకర్తలా, రాష్ట్ర మహిళల్లో ఒక మహిళగా టీడీపీ ప్రభుత్వాన్ని తెచ్చేందుకు నావంతుగా మే 10వరకు ఎన్నికల ప్రచారం చేస్తాను. రానున్న ఎన్నికల సందర్భంగా కుప్పం అభివృద్ధికి 20పాయింట్లతో కూడిన ప్రత్యేకమైన మ్యానిఫెస్టోను చంద్రబాబు తయారు చేశారు...ముఖ్యమంత్రి అయిన వెంటనే కుప్పం ప్రజలకు ఆ 20అంశాలను అమలు చేసి తన నిజాయితీని నిరూపించుకుంటారు. చంద్రబాబు గత 7దఫాలుగా ఎమ్మెల్యే అవుతున్నారంటే..కుప్పం ప్రజలు చంద్రబాబుపై పెట్టుకున్న నమ్మకం...కుప్పం ప్రజల పట్ల చంద్రబాబు తీసుకుంటున్న శ్రద్ధ కారణం. రానున్న కాలంలో కూడా కుప్పం నియోజకవర్గానికి ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి వచ్చి, మీతో కలుసుకుంటాను...మీ సమస్యలపై ఆరా తీస్తాను. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను గ్రామాల్లోని మారుమూల ప్రాంతాలకు చేరవేయాలి.. సూపర్ సిక్స్ పథకాలపై మరింత అవగాహన కల్పించాలి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర ప్రజలకు వచ్చే లాభం ఏంటి? ప్రయోజనం ఏంటి? అనేది పార్టీ కార్యకర్తలంతా మారుమూల గ్రామాలకు వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై విస్తృతమైన ప్రచారం నిర్వహించాలి.. ఈ బాధ్యతను ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా తీసుకోవాలని భువనేశ్వరి కోరారు.

### కంకణబద్ధులు కావాలి

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ దుర్మార్గపు ప్రభుత్వంలో టీడీపీ కార్యకర్తలు ఇబ్బందులు, వేధింపులు ఎదుర్కొన్నారు. కార్యకర్తలకు ఇబ్బందులు వస్తే అర్ధరాత్రి కూడా శ్రమించి కార్యకర్తల ఇబ్బందులను చంద్రబాబు పరిష్కరిస్తారు. చంద్రబాబు కుటుంబంతో కంటే రాష్ట్ర ప్రజలతోనే ఎక్కువ సమయాన్ని గడిపారు. అందుకే చంద్రబాబుకు కుటుంబం కంటే రాష్ట్ర ప్రజలంటేనే ఎక్కువ ఇష్టం. చంద్రబాబు రానున్న ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోవాలి.. కుప్పం అభివృద్ధి చెందాలి. ఎన్నికల సమయంలో అవకతవకలకు అవకాశం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. వైసీపీ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా...ఎవరూ లొంగవద్దు..మీ జీవితాలను బలిపెట్టొద్దు. టీడీపీలో దక్కిన గౌరవం.. వైసీపీలో దక్కదు.. వైసీపీలో నాయకులకు అవమానాలే తప్ప ఏమీ ఉండవు. టీడీపీ కార్యకర్తలంతా భిన్నాభిప్రాయాలను ప్రక్కనపెట్టి.. రాష్ట్రాభివృద్ధి కోసం పసుపుజెండాను రానున్న ఎన్నికల్లో ఎగరేయడానికి కంకణబద్ధులు కావాలి. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో 53రోజులు మా కుటుంబంపై చూపిన ప్రేమ, అభిమానాన్ని నా జీవితాంతం గుర్తుపెట్టుకుంటాను.. మీ అందరికీ నా పాదాభివందనాలు.

### లక్ష మెజారిటీ ఖాయం: ఎమ్మెల్సీ కంచర్ల

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో గత 35ఏళ్లుగా పనిచేస్తూ చంద్రబాబును ఎమ్మెల్యేగా గెలిపిస్తూ..ముఖ్యమంత్రిగా చేసుకోవడంలో కీలకపాత్ర పోషించిన, పోషిస్తున్న వారితో సమావేశం కావాలని భువనమ్మ కోరారన్నారు. చంద్రబాబు నామినేషన్ కార్యక్రమం అత్యంత విజయవంతమైంది...దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. కుప్పం ప్రజలు చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో లక్ష మెజార్టీ ఇస్తారనడానికి నామినేషన్ కు వచ్చిన స్పందనే నిదర్శనం. నియోజకవర్గంలోని నాయకత్వమంతా ఏకతాటిపైకి వచ్చి రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ఎమ్మెల్యేగా గెలిపించి, ముఖ్యమంత్రి సీటులో కూర్చోబెట్టే వరకు కుప్పం ప్రజలు అహర్నిశలు శ్రమించాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రజల కోసం శ్రమించిన నేతను వైసీపీ ప్రభుత్వం అక్రమంగా జైల్లో నిర్బంధించి వేధించింది. రానున్న కాలంలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి మనమంతా భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు.

### నమ్మినవారెవరూ మోసపోరు: గౌనివారి శ్రీనివాసులు

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ మా కుటుంబంలో ఎవరికీ రాజకీయ నేపథ్యం లేనప్పటికీ తనను చంద్రబాబు రాజకీయాల్లో అనేక పదవుల్లో కూర్చోబెట్టారన్నారు. చంద్రబాబును నమ్ముకున్న ఎవరూ మోసపోరు అని చెప్పడానికి నేనే నిదర్శనం. చంద్రబాబు జన్మదినోత్సవం సందర్భంగా మా కుప్పం ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు.

### కుప్పం నియోజకవర్గ ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ...

వైసీపీ నాయకులు గతంలో మున్సిపల్ ఎన్నికల్లో వాడిన ఫార్ములానే మరోసారి వాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. 4ఓట్లు ఉన్న ఇంట్లో రెండు వైసీపీకి, రెండు టీడీపీకి వేయాలని ప్రచారం చేస్తున్నారు. జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా చంద్రబాబు గెలుపు కోసం పనిచేస్తున్నారు. రానున్న కాలంలో కుప్పంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ అగ్రనేతలతో ఓ మీటింగ్ పెడితే మూడు పార్టీల కార్యకర్తలు, నాయకుల్లో మరింత జోష్ పెరుగుతుంది. వచ్చే ఎన్నికల్లో కుప్పంలో లక్ష మెజార్టీ టార్గెట్.బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, శంఖారావం ప్రచారం చేసిన సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో అనేక సమస్యలను మేం గుర్తించాం. ఆ సమస్యలను పరిష్కరించేందుకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక తగిన చర్యలు తీసుకోవాలి. జగనన్న రీ సర్వేలో అమాయకుల భూములను వైసీపీ నేతలు లాక్కున్నారు. ఇలాంటి రీ సర్వేను చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రద్దు చేయించేలా చూడాలి. కుప్పం నియోజకవర్గ ప్రజలకు పోల్ మేనేజ్ మెంట్ పై అవగాహన కల్పించే కార్యక్రమాలను చేయాలి. వైసీపీ పాలనలో సర్పంచులు ఉత్సవ విగ్రహాల్లా మారారు...టీడీపీ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. మహాశక్తి పథకాలు మహిళలకు చాలా ఉపయోగపడతాయి. కుప్పం నియోజకవర్గ మహిళలకు మహాశక్తి పథకాలను దగ్గర చేయడానికి మహిళా విభాగం కార్యకర్తలు నడుం బిగించి పని చేస్తున్నాం. బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను బూత్ లెవల్ లో మరింత పటిష్టంగా ప్రచారం చేస్తే కుప్పంలో చంద్రబాబుకు లక్ష మెజార్టీ సాధ్యం. ప్రతి మధ్య తరగతి కుటుంబంలో పట్టభద్రులున్నారు. కానీ నేటి పాలనలో యువతకు ఉద్యోగాలు లేవు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక కుప్పం నియోజకవర్గంలోని యువతకు పరిశ్రమలు అందుబాటులోకి తెచ్చి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. కుప్పం నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలను వైసీపీ నాయకులు చాలా వేధించారు..అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక మా బిడ్డల భవిష్యత్తును బాగు చేయాలని మా విజ్ఞప్తి. వైసీపీ పాలనలో బాల్య వివాహాలు చాలా పెరిగిపోయాయి.. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. దిశ చట్టం వల్ల ఏ ఉపయోగమూ లేకుండా పోయింది. చంద్రబాబు మహిళా సంఘాలతో చాలా ముందుకు తీసుకెళ్లారు. మేము 21ఏళ్లకే సర్పంచ్ అయ్యి ప్రజలకు అండగా నిలవాలని అనుకుంటే, వైసీపీ ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసింది. కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్టు పాఠశాల ఏర్పాటు చేస్తే కార్యకర్తల పిల్లలకు ఉపయోగకరంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# రాష్ట్రప్రజల కోసం రెట్టించిన ఉత్సాహంతో చంద్రబాబు!



- మహిళా సాధికారితకు చంద్రబాబు, లోకేష్ పెద్దపీట
- మహిళలను ఆదుకునేందుకే సూపర్ -6 పథకాలు
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో నారా బ్రాహ్మణి

మంగళగిరి: రాష్ట్రప్రజల కోసం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని, ఈ విషయంలో ఆయనకు మరెవరూ సాటిరారని నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి రూరల్ యర్రబాలెం సంధ్య స్పైసెస్ కంపెనీని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న మహిళా కూలీలతో బ్రాహ్మణి మాట్లాడుతూ... మహిళా సాధికారిత, ఆర్థిక స్వావలంబన కోసం చంద్రబాబు నాయుడు, లోకేష్ నిరంతరం పరితపిస్తారు. డ్వాక్రా సంఘాల్లో ప్రస్తుతం కోటిమంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, డ్వాక్రాగ్రూపులు ఈస్థాయికి చేరాయంటే అందుకు చంద్రబాబే కారణం. ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదటి మహిళా స్పీకర్ గా ప్రతిభాభారతికి అవకాశం ఇచ్చింది చంద్రబాబే. ఆర్థిక ఇబ్బందులు మహిళల విద్యకు అడ్డంకి కాకూడదన్న ఉద్దేశంతో ఇటీవల కలలకు రెక్కలు అనే కార్యక్రమాన్ని ప్రకటించారు. దీనిద్వారా ఎంత పెద్ద చదువుకైనా బ్యాంకుల ద్వారా వడ్డీలేని రుణసౌకర్యం లభిస్తుంది. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు పెద్దఎత్తున ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సుల ఏర్పాటుద్వారా యువతకు ఉపాధి కల్పించారు. రాష్ట్రంలో గత అయిదేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ బిల్లులు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్యుల బతుకు దుర్భరంగా మారింది. పేదప్రజలను కష్టాలనుంచి ఉపశమనం కలిగించేందుకే సూపర్-6 పథకాలను ప్రకటించారు. మహిళల ఆదాయాన్ని పెంచి వారికి ఆర్థికంగా చేయూత నందించాలని నారా లోకేష్ మంగళగిరిలో స్త్రీశక్తి పథకాన్ని అమలుచేస్తూ వారి స్వావలంబనకు కృషిచేస్తున్నారు. మంగళగిరి ప్రజల కోసం సొంతనిధులతో 29సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయనను ఆశీర్వదించితే మరింత మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను పేదలకు అందిస్తారని బ్రాహ్మణి చెప్పారు.

### అన్నా క్యాంటీన్లు ఎత్తేసి మా పొట్టగొట్టారు

యర్రబాలెం సంధ్య స్పైసెస్ లో పనిచేస్తున్న మహిళా కూలీలు నారా బ్రాహ్మణి ఎదుట తమ కష్టాలు చెప్పుకున్నారు. గతంలో అన్నాక్యాంటీన్ ద్వారా ఐదురూపాయలతో మా ఆకలి తీరేది. జగన్ ప్రభుత్వం వచ్చాక అన్నాక్యాంటీన్లు ఎత్తేసి మా పొట్టగొట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామంలో పబ్లిక్ టాయిలెట్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రోడ్లన్నీ అస్తవ్యస్థంగా మారడంతో పని ప్రాంతానికి రావడానికి అవస్థలు పడుతున్నాం. గత అయిదేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. విద్యుత్ బిల్లులు రెట్టింపు అయ్యాయి. చాలీచాలని ఆదాయంతో ఇంటిల్లిపాది పనిచేసినా ఇల్లుగడవడం కష్టంగా ఉంది. గతంలో రాజధాని పనులు జరిగే సమయంలో మా కుటుంబ ఆర్థిక స్థితగుతులు మెరుగ్గా ఉండేవి. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు నిలిపివేయడమేగాక కౌలు కూడా ఇవ్వకపోవడంతో రైతులు సైతం కూలీపనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. గతంలో ఈ ప్రాంతంలో 6వేల జనాభా ఉంటే ప్రస్తుతం 20వేలకు చేరింది. అయితే పెరిగిన జనాభాకు అనుగుణంగా నీటి సరఫరా లేకపోవడంతో తాగునీటికి కటకటలాడాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. నారా బ్రాహ్మణి స్పందిస్తూ... మీ అందరికీ అండగా నిలిచేందుకే సూపర్ -6 పథకాలను ప్రకటించారు. మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు చంద్రబాబు, లోకేష్ కృషిచేస్తారు. అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి, పేదల ఆకలి తీరుస్తారు, మంగళగిరి నియోజకవర్గంలో నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారానికి లోకేష్ వద్ద సమగ్ర ప్రణాళిక ఉంది. అత్యధిక మెజారిటీతో లోకేష్ ను అసెంబ్లీకి పంపాలని నారా బ్రాహ్మణి విజ్ఞప్తిచేశారు.











# సీఎం సొంత జిల్లాలో వృద్ధ దంపతులపై వైసీపీ మూకల దాడి

- సర్వీసు నిబంధనలు ఉల్లంఘించి మంత్రి ఆదిమూలపు ర్యాలీలో ఆయన భార్య
- గులకరాయి కేసులో బొండా ఉమాను ఇరికించే ప్రయత్నం
- సీఈఓకు టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఫిర్యాదు



అమరావతి(చైతన్యరథం): కడప జిల్లాలో శాంతి భద్రతలు రోజురోజుకి క్షీణిస్తున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. శని వారం టీడీపీ నేతలు వెలగపూడిలోని సచివాల యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)ని కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేశారు.అనంతరం వర్ల రామయ్య మాట్లాడుతూ.. పులివెందులలో టీడీపీని లేకుండా చే యాలని సీఎం జగన్ దుర్మార్గపు ఆలోచన చేస్తున్నార న్నారు. లింగాల మండలం మురారిచింతల గ్రామానికి చెందిన టీడీపీ సానుభూతి పరులైన సరిపాల చెలమా రెడ్డి దంపతులపై వైసీపీ నాయకులు అనుచితంగా దాడి చేశారు. కేవలం టీడీపీకి ఓటే స్తారనే ఉద్దేశ్యం తోనే అక్రమంగా దాడికి పాల్పడ్డారు. వైసీపీ పాలన చూస్తుంటే పాకిస్థాన్ లేక ఖలిస్తాన్‌లో ఉన్నామా అనే భావన కలుగుతోంది. వృద్ధురాలిపై కనికరం లేకుండా చీర పట్టి లాగి మరీ దాడి చేయడం హేయమైన చర్య. చుట్టుపక్కల మహిళలు తిరగబడితే పారిపోవడం సిగ్గు చేటు. ఇందుకు సంబంధించిన వీడియోలు ఎన్నికల సంఘం అధికారులకు చూపిస్తే ఆశ్చర్యపోయారు. ఇంత అమానుషంగా దాడి చేసినప్పటికీ వైసీపీ రౌడీ మూకలపై పోలీసులు బెయిలబుల్ సెక్షన్లు పెట్టడం దుర్మార్గం. శాంతి,భద్రతు ఈ విధంగా నడిస్తే కడపలో ఎన్నికలు అనవసరం. రౌడీ మూకలను వెనకేసుకొ స్తున్న ఎస్ఐ, సీఐలను వెంటనే సస్పెండ్ చేయాలని సీఈఓను కోరాం. కడప జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు నూతనంగా వచ్చిన కడప ఎస్పీ చర్యలు తీసుకోవాలని వర్ల డిమాండ్ చేశారు.

### సర్వీసు నిబంధనలకు విరుద్ధం

ప్రకాశం జిల్లా కొండెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదిమూలపు సురేష్ నామినేషన్ కార్యక్రమంలో, ర్యాలీ లో కర్ణాటక ఆదాయపు పన్నుల విభాగం అధికారిగా పనిచేస్తున్న ఆయన భార్య విజయలక్ష్మి పాల్గొనడంపై సీఈఓకు ఫిర్యాదు చేశాం. సర్వీసు నిబంధనలకు విరుద్ధంగా తన భర్త నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న విజయలక్ష్మిని వెంటనే సస్పెండ్ చేయాలి. ఐఆర్ఎస్ ఆఫీసర్‌గా విజయలక్ష్మి కొనసాగడానికి అర్హత లేదని, ఆమెను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని సీఈఓను కోరాం. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ల ఓట్లు వేయడానికి ఇతర రాష్ట్రాల్లో కల్పించినట్లు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వాలని కూడా సీఈవోను కోరాము. తెలంగాణలో లీవ్ ఇచ్చిన జీఓను అందజేశాం. ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వాలని వర్ల అన్నారు.

### పోలీసుల తీరు దుర్మార్గం

గులకరాయి దాడి కేసులో పోలీసులు అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా గెలుస్తారనే ఉద్దేశ్యంతోనే టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. వైసీపీ అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాస్ ఓడిపోతాడనే ఉద్దేశ్యంతోనే తప్పుడు కేసులు పెడుతున్నారు. దీనిపై ఆదివారం కేంద్ర పోలీస్ పరిశీలకులను కలిసి రాష్ట్రంలో పోలీసుల తీరు గురించి వివరిస్తాం. గులకరాయి కేసులో వడ్డెర కాలనీకి చెందిన ఐదుగురు ఇప్పటికీ పోలీస్ కస్టడీలోనే ఉన్నారు. కోర్టులో సెర్చ్ వారెంట్ వేసినప్పటికీ వారి ఆచూకీ తెలపకుండా పోలీస్ స్టేషన్లు తిప్పుతున్నారు. ఎవరిని సంతృప్తి పరచడానికి, ఎవరి కళ్లల్లో ఆనందం చూడడానికి పోలీసులు దొంగ నాటకం ఆడుతున్నారు? అమాయకులపై వడ్డెర పిల్లలను బలి తీసుకోవద్దని కోరుతున్నా. కోడికత్తి కేసులో దళితుడైన శ్రీనును ఐదేళ్ల జైల్లో పెట్టిన విధంగానే ఈ కేసులో రిమాండ్‌కు పంపించిన సతీష్‌ను కూడా అదేవిధంగా ఉంచేలా జరుగుతున్న చర్యలు సరైనవి కాదు. ఈ కేసును చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలి. ఈ కేసులో అన్యాయంగా బొండా ఉమను ఇరికించే ప్రయత్నం చేయవద్దు. అలా చేస్తే పోలీస్ కమిషనర్ కాంతి రాణాటాటా భవిశ్యత్తులో తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వర్ల రామయ్య హెచ్చరించారు.

### పోలీసులు మూల్యం చెల్లించుకుంటారు: దేవినేని

అనంతరం మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి రావడం కోసం డ్రామాలాడుతున్నారన్నారు. ప్రజల దగ్గర సానుభూతి కోసం దాడులు చేయించుకొని బలహీనవర్గాలను బలి చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో కోడి కత్తి శీను, 2024 లో గులకరాయి సతీష్.. ఇలా బడుగు, బలహీన వర్గాల బిడ్డలను పోలీసులు కేసుల్లో ఇరికిస్తున్నారు. సతీష్ రాయి విసిరినట్లు వీఆర్వోకి సతీష్ తండ్రి చెప్పినట్లుగా రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. ఇంతకంటే పెద్ద కట్టుకథ ఉంటుందా అని పోలీసుల తీరుపై దేవినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అత్యుత్సాహంతో జగన్ పట్ల స్వామి భక్తిని ప్రదర్శించడానికి తప్పుడు కేసులు పెడితే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. గతంలో తప్పుడు కేసులు పెట్టిన పోలీసులు ఇప్పటికే బదిలీ అయ్యారని గుర్తు చేశారు. బొండా ఉమాని ఈ కేసులో ఇరికించాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారన్నారు. పోలీస్ కమిషనర్‌పైనా, వెల్లంపల్లిపైనా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని, పోలీసు పరిశీలకులకు కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. జూన్ 4 తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని, అక్రమ కేసులు పెట్టి ప్రజలను వేధించిన పోలీసులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. సీఈఓను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, టీడీపీ నేత మన్నవ సుబ్బారావు, వల్లూరి కిరణ్, తదితరులున్నారు.

## డ్వాక్రా మహిళలకు బెదిరింపులు, ప్రలోభాలు

- వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని సీఈఓకు ఆచంట సునీత ఫిర్యాదు



అమరావతి(చైతన్యరథం): డ్వాక్రా మహిళలను బెదిరింపులు, ప్రలోభాలకు గురి చేస్తున్న వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత డిమాండ్ చేశారు. టీడీపీ మహిళా నేతలతో కలిసి శనివారం ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కు సునీత ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వైసీపీ నేతలు యథేచ్ఛగా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ అధికారపార్టీకి అనుకూలంగా పనిచేయాలని డ్వాక్రా మహిళలను బెదిరింపు లు, ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. సీఎం జగన్ సిద్ధం సభలకు తప్పని సరిగా హాజరవ్వాలంటూ, లేనిపక్షంలో రుణాలు నిలిపేస్తామని వాట్సాప్ గ్రూపుల్లో వాయిస్ మెసేజ్‌లు పంపిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఏలూరు జిల్లా దెందులూరులో ఈ ఏడాది మార్చి 25న నిర్వహించిన సిద్ధం సభకు జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి 50నుంచి 100బస్సుల్లో డ్వాక్రా మహిళలను తీసుకొచ్చారు. సభకు రాకపోతే రుణాలు, సంక్షేమ పథకాల విషయంలో ఇబ్బందులు పడతారని వైసీపీ నేతలు, రిసోర్స్ పర్సన్లు బెదిరించారు. గ్రూపుల వివరాలు, సభ్యుల పేర్లతో ఉన్న రిజిష్టర్లు తీసుకొచ్చి సభా ప్రాంగణం దగ్గర హాజరు వేశారు. సీఎం జగన్మోహనరెడ్డి సిద్ధం సభలు నిర్వహిస్తున్న ప్రతి చోట ఇదే తంతు జరుగుతోంది. మరో వైపు వైసీపీ తరఫున ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు... ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయాలని డ్వాక్రా మహిళలకు తాయిలాలు పంచుతూ రకరకాల ప్రలోభాలకు గురి చేస్తున్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. దీనిపై ఎన్నికల సంఘం తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రలోభాలకు గురి చేస్తున్న వైసీపీ అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించాలని ఆచంట సునీత డిమాండ్ చేశారు. ఈసీని కలిసిన వారిలో టీడీపీ మహిళా నేతలు పాలడుగు వినీల, బొప్పన నీరజ, తదితరులు ఉన్నారు

## మే 1న ఇళ్లవద్దనే పింఛన్లు ఇవ్వాలి

- పంపిణీపై సీఎస్ వెంటనే ప్రకటన చేయాలని దేవినేని డిమాండ్
- ఇళ్లవద్దనే పింఛన్ల పంపిణీ కోసం సీఈఓను కోరతామని వెల్లడి

అమరావతి (చైతన్యరథం): వచ్చే నెలలో 1వ తేదీనే, అదికూడా ఇళ్లవద్దనే పింఛన్లు పంపిణీ చేయాలని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సెర్ప్ సీఈఓ, చీఫ్ సెక్రటరీ నిర్ణయాలతో గత నెలలో పింఛన్ దారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారన్నారు. పింఛన్ల కోసం వచ్చి ఎండ తీవ్రతకు 60 మంది చనిపోయారని ముఖ్యమంత్రి చెప్పినట్లుగా సాక్షి పత్రికలో వార్తలు వచ్చాయన్నారు. ఆ వృద్ధుల మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### శవరాజకీయాల కోసమే..

జగన్ ప్రభుత్వం గత మార్చి నెల చివరి వారంలో రూ. 14 వేల కోట్లు అస్మదీయ కాంట్రాక్టర్లకు చెల్లించడంతో, ఏప్రిల్ లో పింఛన్ల పంపిణీకి డబ్బులు లేకుండా పోయాయని దేవినేని అన్నారు. ఇందువల్లే పింఛన్ల పంపిణీలో జాప్యం జరిగిందన్నారు. పింఛన్ల పంపిణీపై మర్చిలోనే చెప్పినా చీఫ్ సెక్రటరీ బాధ్యత తీసుకోకుండా నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. ఇళ్లవద్దనే పింఛన్ల పంపిణీకి తగినంత మంది సిబ్బంది ఉన్నా జగన్ శవ రాజకీయాలు చేసి పింఛన్‌దారుల మృతికి కారణమయ్యారన్నారు. గతంలో జరిగిన తప్పు మళ్లీ జరగకుండా పింఛన్ పంపిణీకి అవసరమైన నిధులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ చేసేలా వెంటనే చీఫ్ సెక్రటరీ ప్రకటన చేయాలన్నారు. ఇంటింటికి వెళ్లి పింఛన్ ఇచ్చేలా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)ని కలిసి కోరతామని దేవినేని తెలిపారు.

### చీఫ్ సెక్రటరీ తప్పుకోవాలి

ఈ నెలలో చీఫ్ సెక్రటరీ తప్పుడు నిర్ణయాలతో తీవ్ర ఎండల్లో పింఛన్‌దారులు ఇబ్బంది పడ్డారన్నారు. జగన్ కేసుల్లో సహనిందితుడైన సెర్ప్ సీఈఓ మురళీధర్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతోనే 60 మంది పింఛన్‌దారులు మృతి చెందారన్నారు. జరిగిన సంఘటనకు నైతిక బాధ్యత వహించి చీఫ్ సెక్రటరీ తప్పుకోవాలన్నారు. గతంలో జరిగిన తప్పు మళ్లీ జరగకుండా ఈ నెల 29, 30 నాటికి పింఛన్లకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచాలన్నారు. సాక్షి పత్రిక, సాక్షి ఛానల్లో తప్పుడు ప్రచారం చేస్తుంటే దాన్నే ముఖ్యమంత్రి చెబుతున్నాడన్నారు తప్పుడు ప్రసారాలు, ప్రచారాలు మానుకొని మరోసారి పింఛన్‌దారులు ఎండకు మృతి చెందకుండా చూడాలని.. అధికారులు వెంటనే ఆవిధంగా చర్యలు తీసుకోవాలని దేవినేని డిమాండ్ చేశారు.



### చంద్రబాబుదే ఆ ఘనత

రూ. 200 ఉన్న పింఛన్‌ను రూ. 2000లకు పెంచి ఒకేసారి పింఛన్ దారులకు ఇచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. పింఛన్‌ను రూ. 3 వేలు చేస్తానని చెప్పిన జగన్‌కు పెంచిన పింఛన్ ఇవ్వడానికి 58 నెలలు పట్టిందని విమర్శించారు. రూ. 7లక్షల కోట్ల బడ్జెట్‌లో టీడీపీ ప్రభుత్వంలో దాదాపు 20 లక్షల కొత్త పింఛన్లు ఇచ్చినట్లు తెలిపారు. 12లక్షల కోట్ల వైసీపీ బడ్జెట్‌లో ఎన్ని లక్షల కొత్త పింఛన్‌లు ఇచ్చారో చెప్పాలన్నారు. వృద్ధులు, డప్పు కళాకారులు, వితంతువులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, హిజ్రాలు, చర్మకళాకారులు ఇలా వివిధ వర్గాలకు పింఛన్లు ఇచ్చి ఆదుకున్న ఘనత టీడీపీదే అన్నారు. వీరిని కూడా వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని దేవినేని అన్నారు.

చైతన్యరథం

# కుట్రపూరితంగా గులకరాయి దర్యాప్తు.. బొండాను ఇరికించేందుకే కసరత్తు

గులకరాయి డ్రామాలో పోలీసులు కుట్రపూరితంగా టీడీపీ నేత బొండా మహేశ్వరరావును ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారనే విషయం తేటతెల్లమయింది. ఈ కేసులో ఏ1 నిందితుడుగా పేర్కొంటూ పోలీసులు కోర్టులో హాజరుపరిచిన వడ్డెర యువకుడు వేముల సతీష్ రిమాండ్ రిపోర్టులో రాయి విసిరిన సమయానికి సంబంధించి పోలీసులు పేర్కొన్న టైమ్ ఒక పేజీలో ఒకలా.. మరో పేజీలో మరోలా ఉండటం దర్యాప్తులోని డొల్లతనాన్ని బయటపెట్టింది.అదే విధంగా పోలీసులు కోర్టుకు సమర్పించిన ప్రధాన సాక్షి వాంగ్మూలంలో నిందితుడి జన్మదినం ఏప్రిల్ 14 అని ఉండగా, పోలీసులు సృష్టించిన బర్త్ సర్టిఫికెట్‌లో మాత్రం అక్టోబర్ 14 అని ఉండటం గమనార్హం. సాక్షులుగా పోలీసులు చూపించినవారిలో స్థానికలు ఎవరూ లేకపోవడం మరో విచిత్రం. ఎక్కడో కడప జిల్లా పులివెందులవాసిని ఒక సాక్షిగా చూపించారు. మిగిలిన వారందరూ వైసీపీ నాయకులు, పోలీసులే. దీనిపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి మండిపడ్డారు. తప్పుడు సర్టిఫికెట్లతో గులకరాయి డ్రామాకు సహకరిస్తూ.. అమాయకులైన వడ్డెర బిడ్డలను, మైనర్‌లను బలిచేసేందుకు పనిచేస్తున్న విజయవాడ సీపీ కాంతి రాణా, ఇతర అధికారులపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. ఇలాఉంటే విజయవాడ సెంట్రల్ టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావును ఈ కేసులో అక్రమంగా అరెస్ట్ చేసేందుకు పోలీసులు కుట్ర చేస్తున్నారంటూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని సీనియర్ నాయకులు వర్ల రామయ్య, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి కనకమేడల, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వర్ల లేఖలు రాశారు. మరోపక్క టీడీపీ కాపు ఎమ్మెల్యేలు జరుగుతున్న పరిణామాలపై స్పందించారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.. కాపులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, నిమ్మల రామానాయుడు, గంటా శ్రీనివాసరావు విమర్శించారు. కాగా తన చుట్టూ జరుగుతున్న కుట్రలపై బొండా ఉమా స్పందించారు. ఏదో విధంగా ఈ కేసులో తనను ఇరికించేందుకు అమాయకులను పోలీసులు తీసుకెళ్లి చిత్రహింసలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నా కోసం మొత్తం వడ్డెరగూడేన్ని ఇబ్బంది పెట్టడం ఎంత వరకు సబబని అడిగారు. విజయవాడలో జరుగుతున్న పరిణామాలపై ఈసీ దృష్టి పెట్టాలని కోరారు. ఇలాఉంటే ఆరు రోజుల క్రితం పోలీసులు తీసుకెళ్లిన తన భర్త ఆచూకీ చెప్పాలంటూ వేముల దుర్గారావు భార్య, కుటుంబసభ్యులు, వడ్డెర కాలనీ వాసులు శనివారం విజయవాడ సీపీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు.

## గులకరాయి కేసులో బొండాను ఇరికించే యత్నం

- ఇప్పటికీ వైసీపీ చెప్పినట్లుగానే నడుచుకుంటున్న పోలీసులు
- పరిశీలకుల నుంచి నివేదిక తెప్పించుకోవాలి
- విజయవాడకు ఈసీ ప్రత్యేక బృందాన్ని పంపించాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి మాజీ ఎంపీ కనకమేడల లేఖ

న్యూఢిల్లీ: ఎన్నికల కోడ్ వచ్చినా ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా అధికార పార్టీ నీడలోనే పోలీసులు పనిచేస్తున్నారని టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ఆరోపించారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి శనివారం ఆయన లేఖ రాశారు. పోలీసులను వాడుకుని గత ఐదేళ్ల పాటు ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలను వైసీపీ ప్రభుత్వం వేధించిందని ఆ లేఖలో కనకమేడల ఫిర్యాదు చేశారు. ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థులను అక్రమంగా అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టి వైకాపా అభ్యర్థులకు ప్రయోజనం కలిగించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అసలు హత్యాయత్నమే జరగని కేసులో సెక్షన్ 307 నమోదు చేసి బెయిల్ కూడా రాని విధంగా విజయవాడ పోలీసు కమిషనర్ ముందస్తు పన్నాగం పన్నారు. వడ్డెర యువకుడు సతీష్ వద్ద నుంచి బలవంతంగా వాగ్మూలం తీసుకొని టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావును అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. గులకరాయి ప్రహసనం మొత్తం బొండా ఉమాపై గెలవలేనని తెలిసి పోలీసులతో వైసీపీ అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆడుతున్న డ్రామా మాత్రమే. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలంటే ఎన్నికల కమిషన్ పారదర్శకంగా వ్యవహరించాలి. సీఎంపై



రాయి దాడి ఘటనపై ఎన్నికల పరిశీలకుల నుంచి స్వతంత్ర నివేదికలు తెప్పించుకోవాలి. ముఖ్యంగా విజయవాడ కమిషనరేట్‌ను పరిశీలించేందుకు ప్రత్యేక ఈసీ బృందాన్ని రాష్ట్రానికి పంపించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కనకమేడల కోరారు.

## బొండాను అక్రమంగా అరెస్ట్ చేసేందుకు పోలీసుల కుట్ర

- వైసీపీ అభ్యర్థితో కుమ్మక్కైన విజయవాడ సీపీ
- పోలీసులను వాడుకుని ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్న వైసీపీ
- పోలీసుల పనితీరును ఈసీ బృందాలు పరిశీలించాలి
- సీఈఓకు టీడీపీ నాయకుడు వర్ల రామయ్య లేఖ

అమరావతి(చైతన్యరథం): ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసేందుకు వైసీపీ ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మండిపడ్డారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా అధికార వైసీపీ చెప్పినట్లుగానే పోలీసు యంత్రాంగం పనిచేస్తోందంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి వర్ల రామయ్య లేఖలో ఫిర్యాదు చేశారు. రాజకీయ ప్రత్యర్థులను



వేధించడానికి పోలీసులను అస్త్రంగా చేసుకుని వైసీపీ అభ్యర్థులు వాడుకుంటున్నారన్నారు. గులకరాయి కేసులో వైసీపీ అభ్యర్థితో కుమ్మక్కై టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావును అక్రమంగా అరెస్ట్ చేసేందుకు విజయవాడ పోలీసు కమిషనర్ (సీపీ) కుట్ర పన్నారన్నారు. అరెస్ట్ చేసిన వ్యక్తుల వద్ద నుంచి బలవంతంగా వాంగ్మూలం నమోదు చేసి బొండా ఉమాను అరెస్ట్ చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాస్ ఓడిపోతున్నాడని, అతడి విజయావకాశాలు పెంచడం కోసమే పోలీసులు ఈ పథకం పన్నారని వర్ల ఆరోపించారు. అందుకే ఈ కేసులో బెయిల్ కూడా రాకుండా ఉండడానికి 307 సెక్షన్ పెట్టారని తెలిపారు. టీడీపీ నేత దుర్గారావుతో పాటు మరో 20మంది మహిళలను అదుపులోకి తీసుకొని ఇప్పటివరకు వారిని ప్రజల ముందు ప్రవేశపెట్టలేదన్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థులను అక్రమంగా అరెస్ట్ చేసి వారిని చిత్రహింసలకు గురి చేసి ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసేందుకు పోలీసులను వైసీపీ ప్రభుత్వం వాడుకుంటోంది. రాష్ట్రంలోకి ప్రత్యేక ఈసీ బృందాలు వచ్చి పోలీసుల పనితీరును పరిశీలించాలి, అప్పుడే ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుగుతాయి. దురుద్దేశంతో కూడిన దర్యాప్తు, విచారణల నుంచి పోటీ చేసే అభ్యర్థులకు స్వేచ్ఛ కల్పించకపోతే ఎన్నికల ప్రక్రియను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అవుతుందని సీఈఓకు వర్ల రామయ్య తెలిపారు.

## పోలీసుల నిర్బంధంలో అమాయకులు

- ఎర్లు చెప్పాలని చిత్రహింసలు పెడుతున్నారు
- గులకరాయి డ్రామాపై బొండా ఫైర్



విజయవాడ: తనను పోలీసులు నిత్యం వేధిస్తున్నారని టీడీపీ నాయకుడు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. విజయవాడలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద మంది పోలీసులు శుక్రవారం తన ఆఫీసును చుట్టుముట్టారని చెప్పారు. ఇద్దరు ఏసీపీలు, నలుగురు సీఐలు, ఆరుగురు ఎస్సైలు, కానిస్టేబుళ్లు వచ్చారన్నారు. యుద్ధానికి వచ్చినట్లు విజయవాడ సీపీ తన మీదకు వారిని పంపారని తెలిపారు. సీఎంపై గులకరాయి దాడి జరిగితే మైనర్‌ను తప్పుడు కేసులో ఇరికించి జైలుకు పంపించారన్నారు. రిమాండ్‌లో ఉన్న వేముల సతీష్ తల్లిదండ్రులను అక్రమంగా నిర్బంధించారని తెలిపారు. డీజీపీ, సీపీ, ఏసీపీ అంతా సిండికేట్‌గా ఏర్పడి టీడీపీ అభ్యర్థులపై వేధింపులకు కుట్ర పన్నారు. నేరగాడి చేతిలో కీలుబొమ్మలా పోలీసులు మారిపోవడం దుర్మార్గం. గులక రాయి దాడి కేసు నిందితుడు వేముల సతీష్ తల్లిదండ్రులను రెండు రోజుల నుంచి వేధిస్తున్నారు. వడ్డెర గూడెంలో ఉండటమే వేముల దుర్గారావు పాపమా? ఏ సంబంధం లేని అతడిని తీసుకెళ్లి ఎక్కడ దాచారో తెలియదు. చేయని నేరాన్ని అంగీకరించాలని అతడితోపాటు మహిళలను చిత్రహింసలు పెడుతున్నారు. గులకరాయి దాడిపై సీబీఐ విచారణ జరపాలని మొదటిరోజే లేఖ రాశాం. పోలీసులు తీసుకెళ్లిన దుర్గారావును ఆరు రోజుల నుంచి జడ్జి ఎదుట ఎందుకు హాజరుపరచలేదు? మా పేర్లు చెప్పాలని వారిని చిత్రహింసలు పెడుతున్నారు. మేము చెప్పినట్లు 164 స్టేట్‌మెంట్ ఇవ్వకపోతే శాశ్వతంగా మీ కొడుకుని జైలులో ఉంచుతామని అతడి తల్లిదండ్రులను పోలీసులు బెదిరిస్తున్నారు. నా కోసం మొత్తం వడ్డెరగూడేన్ని ఇబ్బంది పెడతారా? విజయవాడలో జరుగుతున్న పరిణామాలపై ఈసీ దృష్టి పెట్టాలి. తప్పులు చేసిన ఎవరినీ వదిలిపెట్టేది లేదని బొండా ఉమా హెచ్చరించారు.

## దుర్గారావు ఆచూకీ చెప్పాలంటూ ఆందోళన

- సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత



విజయవాడ: నగరంలోని సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. సీపీ కాంతి రాణాను కలిసేందుకు వడ్డెర కుల సంఘం నేతలు పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చారు. అనుమతి లేదంటూ వారిని పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సీఎం జగన్‌పై గులకరాయి దాడి కేసులో పోలీసులు దుర్గారావును తీసుకెళ్లారంటూ.. అతడిని చూపించాలంటూ భార్య, కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. తన భర్త ఏ తప్పూ చేయలేదని, పోలీసుల వద్ద ఎలాంటి సాక్ష్యాలు లేనందునే అతడిని దాచిపెట్టారని భార్య ఆరోపించారు. దీంతో ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.

## కాపులపై కక్షగట్టిన జగన్ రెడ్డి

- కోడికత్తి డ్రామా తరహాలోనే గులకరాయి నాటకం
- సానుభూతి డ్రామాలో బీసీ బిడ్డలను బలిచేస్తున్నారు
- కాపు నేతల్ని ఇరికించేందుకు కుట్రలు
- జగన్‌పై ధ్వజమెత్తిన చినరాజప్ప, గంటా, నిమ్మల

అమరావతి (చైతన్యరథం): కాపుల్ని అణచివేయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి అడుగడుగునా కుట్రలకు తెరలేపుతున్నాడని టీడీపీ కాపు ఎమ్మెల్యేలు ధ్వజమెత్తారు. గతంలో కోడికత్తి డ్రామాను చంద్రబాబుకు ఆపాదించారు.. ఎన్నికల్లో సానుభూతి పొంది, తర్వాత కేసును నీరుగార్చారని ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, నిమ్మల రామానాయుడు, గంటా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో విమర్శించారు. ఇప్పుడు మరోసారి కోడికత్తి 2.0 డ్రామా (గులకరాయి)కు తెరలేపి దాన్ని కూడా తెలుగుదేశం పార్టీకి ఆపాదించే కుట్ర చేస్తున్నారు. కాపు నాయకుడైన బొండా ఉమామహేశ్వరరావును ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారు. గులకరాయి డ్రామాను చూసిన ప్రతి ఒక్కరూ జగన్ రెడ్డిని అసహ్యించుకుంటున్నారు. దీంతో దాన్ని తెలుగుదేశం పార్టీపైకి నెట్టి, తెలుగుదేశం పార్టీ నేతల్ని ఇరికించేందుకు కుట్ర చేస్తున్నారు. అధికార పార్టీకి ఊడిగం చేసే కొంత మంది అధికారుల్ని అడ్డం పెట్టుకుని తప్పుడు నివేదికలు తయారు చేయిస్తున్నారు. కాపుల్ని తెలుగుదేశం పార్టీకి, కూటమికి దూరం చేయాలని శతవిధాలా ప్రయత్నించి జగన్ రెడ్డి భంగపడ్డాడు. ఇప్పుడు కాపు నాయకుల్ని ఏకంగా ఎన్నికల్లో నిలబడనీయకుండా చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. నిజంగా జగన్ రెడ్డికి గులకరాయి తగిలితే ఆ రాయి ఎందుకు దొరకలేదు? ఘటనతో ఎలాంటి సంబంధం లేని బీసీ బిడ్డని బలిచ్చి, ఆ కేసులో కాపుల్ని కూడా ఇరికించే కుట్ర చేయడం దుర్మార్గం. తప్పుడు కేసుల్లో ఇరికించాలని ప్రయత్నిస్తే కాపు జాతి జగన్ రెడ్డిని సహించబోదనే విషయం గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యేలు హెచ్చరించారు..

## టూకీగా..

### వైసీపీ ఎమ్మెల్యే కార్యాలయంలో తాయిలాలు స్వాధీనం

విశాఖపట్నం: పెందుర్తి వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ క్యాంపు/పార్టీ కార్యాలయంలో జిల్లా అధికారులు భారీగా చీరలు, కీచైన్లు, టోపీలు స్వాధీనం చేసుకున్నారు. 'సీ' విజిల్‌లో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా తనిఖీలు నిర్వహించినట్టు అధికారులు వెల్లడించారు. వీటిని సీజ్ చేసి కేసు నమోదు చేయనున్నారు. కాగా, క్షేత్రస్థాయిలో వాతావరణం తమకు ఏమాత్రం అనుకూలంగా లేదని గుర్తించిన వైసీపీ నాయకులు ఎన్నికల్లో గట్టెక్కేందుకు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు యత్నిస్తున్నారు. జిల్లాలో అధికార పార్టీకి చెందిన పలువురు అభ్యర్థులు ఇప్పటికే డబ్బులతో పాటు మహిళలకు చీరలు, కుంకుమ భరిణెలు పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే పెందుర్తి అభ్యర్థి అదీప్‌రాజ్ కార్యాలయంలో చీరలు దొరికాయి.

### మంత్రి కాకాణి ఇలాకాలో భారీగా మద్యం సీసాలు స్వాధీనం

నెల్లూరు: మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలో భారీగా మద్యం నిల్వలు బయటపడ్డాయి. వెంకటాచలంలో భారీ డంప్ ఉన్నట్లుగా అధికారులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. డంప్‌పై సెబ్ అధికారులకు సమాచారం అందిందని తెలిసిన వెంటనే అప్రమత్తమైన వైసీపీ శ్రేణులు.. డంప్ నుంచి మద్యం సీసాలను బస్తాల్లోకి వేసి పలు ప్రాంతాలకు చేరవేశారు. ఈ క్రమంలో దమ్మాయపాళెం – పంటపాళెం రోడ్డులో వైసీపీ నేత మారు సుధాకర్ రెడ్డికి చెందిన కారులో మద్యం సీసాలు అక్రమంగా రవాణా చేస్తున్న విషయం తెలిసిన సెబ్ అధికారులు కారును వెంబడించారు. దీంతో భయాందోళనకు గురైన డ్రైవర్ కారును ఓ పరిశ్రమ వద్ద నిలిపివేసి అక్కడి నుంచి పరారయ్యాడు. కారు వద్దకు చేరుకున్న అధికారులకు.. అందులో ఆరు బస్తాల్లో సుమారు 500కు పైగా మద్యం సీసాలను గుర్తించారు. మద్యం సీసాలతో సహా కారును సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## అవనిగడ్డలో వైసీపీని వీడిన కీలకనేతలు

విజయవాడ: కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో అధికార వైసీపీకి భారీ షాక్ తగిలింది. దివంగత మత్స్యకార నేత సైకం అర్జునరావు మనవడు దినేష్.. భారీ అనుచరగణంతో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు సమక్షంలో ఎదురుమొండి, సంగమేశ్వరం, కమ్మనమోలు గ్రామాల ప్రజలు.. తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దశాబ్ద కాలంగా వెన్నుదన్నుగా ఉన్న సైకం అర్జునరావు వర్గం పార్టీని వీడటంతో ఆ ప్రాంతంలోని మత్స్యకారుల్లో వైసీపీ పూర్తిగా వైసీపీ పట్టు కోల్పోయింది. సైకం అర్జునరావు మనవడు దినేష్ నేతృత్వంలో భారీగా చేరికలతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. వైసీపీలో అవినీతి అరాచకాలు చూడలేకే తెలుగుదేశం పార్టీలో తిరిగి చేరుతున్నట్లు దినేష్ ప్రకటించారు. అభివృద్ధి కాముకుడైన టీడీపీ అధినేత చంద్రబాబు హయాంలో మత్స్యకారులకు న్యాయం జరిగిందని సైకం వర్గీయులు తెలిపారు.

# గులకరాయి డ్రామాలో పోలీసులు అభాసుపాలు

- దాడి సమయంపై రిమాండ్ రిపోర్టులో వైరుధ్యాలు
- సతీష్ పుట్టినరోజు.. సాక్షి వాంగ్మూలంలో ఒకలా, పోలీసులు సృష్టించిన ఫేక్ సర్టిఫికెట్‌లో మరోలా
- అడ్డంగా దొరికిన పోలీసులపై కేసు నమోదు చేయాలని టీడీపీ నేత పట్టాభి డిమాండ్

అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి గులకరాయి డ్రామాకు విజయవాడ పోలీసులు సారథ్యం వహించి అభాసుపాలయ్యారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి అన్నారు. ఫేక్ సర్టిఫికెట్లు, తప్పుడు రిమాండ్ రిపోర్ట్‌లతో అడ్డంగా దొరికిపోయారన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ జాతీయ కార్యాయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ ఆడిన డ్రామాను చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. ప్రధాన నిందితుడిగా చూపిస్తున్న వేముల సతీష్ మైనర్ అని తెలిసినప్పటికీ మేజర్ అని చూపేందుకు ఫేక్ బర్త్ సర్టిఫికెట్లు సైతం సృష్టించి పోలీసులు అడ్డంగా దొరికిపోయారన్నారు. ఆధార్ కార్డు నెంబర్: 6952 7160 4282 ప్రకారం వేముల సతీష్ మైనర్ అని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ప్రధాన సాక్షిగా తెరమీదకు తీసుకు వచ్చిన వేముల దుర్గారావు ఇచ్చినట్లుగా చెబుతూ కోర్టుకు పోలీసులు సమర్పించిన వాంగ్మూలంలో.. ఏప్రిల్ 14 ఉదయం సతీష్ తన పుట్టిన రోజు సందర్భంగా... కేక్ కటింగ్ జరిగిందని, వచ్చి కేక్ తిని వెళ్లాలని కోరగా.. సతీష్ ఇంటికి ఏప్రిల్ 14 ఉదయం దుర్గారావు వెళ్లాడని స్పష్టంగా ఉంది. కానీ విజయవాడ పోలీసులు మాత్రం మైనరైన సతీష్‌ను మేజర్‌గా చూపేందుకు నిస్సిగ్గుగా..ఫేక్ బర్త్ సర్టిఫికెట్ సృష్టించి దానిలో అక్టోబర్ 14వ తేదీని సతీష్ పుట్టిన రోజుగా మార్చి చూపారు. మరి పోలీసులు చెబుతున్న ప్రకారం అక్టోబర్ 14 సతీష్ పుట్టనరోజు అయితే, మరి వారు కోర్టుకు సమర్పించిన దుర్గారావు వాంగ్మూలంలో ఏప్రిల్ 14న తాము పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నామని ఉన్న మాట పోలీసులు గమనించలేదా? దీని ద్వారా పోలీసులు తాము చేసిన తప్పును తామే బయటపెట్టుకున్నట్లు అయ్యింది. వైసీపీ నేతలకు తొత్తులుగా పనిచేస్తూ.. తప్పుడు సర్టిఫికెట్లతో గులకరాయి డ్రామాకు సహకరిస్తూ.. అమాయకులైన వడ్డెర బిడ్డలను, మైనర్‌లను బలిచేసేందుకు పనిచేస్తున్న విజయవాడ సీపీ కాంతి రాణా, ఇతర అధికారులపై వెంటనే కేసు నమోదు చేయాలని పట్టాభి డిమాండ్ చేశారు.

### రిమాండ్ రిపోర్టులో డొల్లతనం

వడ్డెర సమాజిక వర్గానికి చెందిన మైనర్ బాలుడు వేముల సతీష్ అరెస్ట్ సందర్భంగా పోలీసులు సమర్పించిన రిమాండ్ రిపోర్టు మొదటి పేజీ మూడో పేరాలో ఏప్రిల్ 13 రాత్రి 8 గంటల 30 నిమిషాలకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డిపై గులకరాయి దాడి జరిగినట్లు పేర్కొన్న విజయవాడ పోలీసులు, తరువాత రెండో పేజీ .. 9వ పేరాలో ముఖ్యమంత్రి పై దాడి ఏప్రిల్ 13 రాత్రి 8 గంటల 4 నిమిషాలకు జరిగినట్లు పేర్కొన్నారు. ఈ విధంగా రిమాండ్ రిపోర్టులో పేజీకి ఒక రకంగా దాడి జరిగిన సమయాన్ని పేర్కొని విజయవాడ పోలీసులు నవ్వుల పాలయ్యారు. గులకరాయి దాడి ఘటన మొత్తం ఒక పెద్ద నాటకమని ఈ రిమాండ్ రిపోర్టు చదివితే స్పష్టంగా అర్థం అవుతుంది. కాంతిరాణా లాంటి అధికారులు నేడు చేస్తున్న తప్పులకు వారు భవిష్యత్‌లో శిక్ష అనుభవించి తీరాల్సిందేనని పట్టాభి స్పష్టం చేశారు.

### సాక్షిగా పులివెందుల వ్యక్తి..

జగన్ రెడ్డిపై గులకరాయి దాడి పూర్తిగా డ్రామా అని అర్థం చేసుకున్న స్థానికులు ఎవరూ కూడా పోలీసులకు సాక్ష్యం చెప్పడానికి ముందుకు రాలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో నందినేని మనోహర్ నాయుడు అనే పులివెందుల వాసిని పోలీసులు సాక్షిగా హాజరు పరిచారు. దీనిని బట్టి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఏ పౌరుడు కూడా ఈ గులకరాయి డ్రామాను నమ్మడం లేదని అర్థం అవుతోంది. పోలీసులు ప్రవేశ పెట్టిన మిగతా సాక్షుల వివరాలు గమనిస్తే....అందరూ వైసీపీ నాయకులు, పోలీసులే ఉన్నారు. పోలీసులు ప్రవేశ పెట్టిన సాక్షుల వివరాలు: 1.వెల్లంపల్లి శ్రీనివాస్, 2.దేవినేని అవినాష్, 3. మమ్మద్ రుహుల్లా( వైసీపీ ఎమ్మెల్సీ) 4.అవుతు సైలజారెడ్డి( వైసీపీ కార్పొరేటర్) 5.పోతిన మహేష్( వైసీపీ నేత) 6.నందినేని మనోహర్ నాయుడు (పులివెందుల) 7.రవికిరణ్ (ఏసీపీ), 8.హనీస్ బాబు (సీఐ).

### చైల్డ్‌రైట్స్ కమిషన్ చైర్మన్ ఏం చేస్తున్నారు ?

బలహీన వర్గానికి చెందిన మైనర్ బాలుర జీవితాలతో ఏపీ పోలీసులు, వైసీపీ నాయకులు ఆటలాడుతుంటే ఏపీ చైల్డ్‌రైట్స్ కమిషన్ చైర్మన్ అప్పారావు ఏం చేస్తున్నారు? ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి మరీ ఒక మైనర్ బాలుడిపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తుంటే.. రాష్ట్రంలోని చైల్డ్ రైట్స్ కమిషన్ నిద్ర పోతుందా? రాష్ట్రంలోని బాలుర హక్కులను కాపాడాల్సిన బాధ్యత లేదా. ఈ సంఘటనపై తక్షణమే అప్పారావు స్పందించాలని పట్టాభి డిమాండ్ చేశారు.

### బొండా ఉమాను ఇరికించేందుకు కుట్ర

అవినీతి వెల్లంపల్లికి ఓటమి భయం పట్టుకుంది. ఓటమి భయంతోనే ప్రజల పక్షాన పోరాడే బొండా ఉమామహేశ్వరరావును ఇరికించేందుకు పోలీసులతో జగన్, వెల్లంపల్లి కుట్ర చేశారు. వైసీపీ నేతల ప్రోత్సాహంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న ఉమాపై ఈవిధంగా పోలీసులు దాడి చేయడాన్ని ఎలక్షన్ కమిషన్ తీవ్రంగా పరిగణించాలని పట్టాభి అన్నారు



### వీఆర్వోని సైతం..


పోలీసుల స్క్రిప్ట్ ప్రకారం గులకరాయి దాడి జరిగిన తరువాత నిందితుడు సతీష్ తన స్నేహితుడైన వేముల దుర్గారావుతో తాను చేసిన దాడి గురించి చెప్పాడట... ఆ విషయాన్ని తన తండ్రి ఎలయ్యకు చెబితే ఎల్లయ్య తన కుమారుడిని స్థానిక వీఆర్వో వద్దకు తీసుకు వెళ్లి జరిగిన సంఘటనపై వాంగ్మూలం ఇప్పించాడట? సాధారణంగా ఏ పౌరుడైనా ఒక నేరం గురించి సమాచారం ఇవ్వాలంటే స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళతారు. వీఆర్వో కార్యాలయానికి ఎందుకు వెళతారు. వీఆర్వోలకు నేర పరిశోధనతో సంబంధం ఉండదు. ఈ విధంగా ప్రజలను గొర్రెలకంటే హీనంగా లెక్కగట్టి ఇటువంటి కథలు అల్లడానికి పోలీసులు ఇంతగా దిగజారాలా అని పట్టాభి ఆక్షేపించారు.

### ఎలక్షన్ కమిషన్‌కు విజ్ఞప్తి

త్వరలో జరగబోయే ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొండా ఉమాని తప్పుడు కేసులో ఇరికించి అక్రమంగా అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ విధంగా అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులను టార్గెట్ చేస్తూ పోలీసులు కేసులు పెట్టి హింసిస్తే ఎన్నికలు సజావుగా ఎలా జరుగుతాయి. విజయవాడ సీపీ కాంతి రాణాపై ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలి. తక్షణమే విజయవాడ సీపీ పదవి నుండి ఆయనను తొలగించాలి. విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలంటే ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని పట్టాభి ఆశాభావం వ్యక్తం చేశారు.

# బొండాపై వెల్లంపల్లి కారుకూతలు

- అక్రమ కేసుల్లో ఇరికించి ఎన్నికల్లో గెలవాలని కుట్ర
- ఎన్ని కుయుక్తులు పన్నినా బొండా గెలుపును అడ్డుకోలేరన్న రఫీ



అమరావతి (చైతన్యరథం): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు దొంగచాటుగా వెళ్లి నామినేషన్ వేశారంటూ వైసీపీ అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాస్ కారుకూతలు కూస్తున్నాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ బొండా ఉమా ఎప్పుడూ ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ వేయలేదన్నారు. దొంగచాటుగా వెళ్లి బొండా నామినేషన్ వేశాడంటూ అనవసరంగా వెల్లంపల్లి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వెల్లంపల్లి తలకిందులగా తపస్సు చేసినా బొండా ఉమాపై గెలవడం సాధ్యం కాదన్నారు. దుర్గ గుడిలో వెండి సింహాలు మాయం అయినప్పుడే వెల్లంపల్లి అవినీతి బాగోతం రాష్ట్రం మొత్తానికి తెలిసిందన్నారు. బొండాను అరెస్ట్ చేయించి...విజయవాడ వెస్ట్‌లో దోచుకున్న డబ్బులను ఎన్నికల్లో కుమ్మరించి గెలిచేందుకు వెల్లంపల్లి కుట్ర చేస్తున్నాడన్నారు. పోలీసులు కొంతమంది వైసీపీ నేతలు చెప్పినట్లు ఆడుతున్నారని విమర్శించారు. వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొండా ఉమాను విచారించాలంటే రాష్ట్ర ఎన్నికల అధికారి అనుమతి లేకుండా కుదరదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో వైసీపీ డ్రామాలను ప్రజలందరూ గమనిస్తున్నారని చెప్పారు. పూల దండతో అయిన గాయానికి.. రాజకీయం కోసం అక్రమంగా వడ్డెర బిడ్డలను ఇరికించి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కుట్ర చేస్తున్నారని రఫీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ డ్రామాలను ప్రజలు నమ్మడం లేదన్నారు. జగన్ కు ఓటమి ఖాయం అయిందన్నారు. వెల్లంపల్లి నాటకాలు ఇకనైనా ఆపాలన్నారు. జగన్, వెల్లంపల్లి ఆడిన డ్రామా అట్టర్ ఫ్లాఫ్ అయిందన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో వెల్లంపల్లికి డిపాజిట్ కుడా వచ్చే పరిస్థితి లేదని రఫీ స్పష్టం చేశారు.



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం కుటుంబ ఇలవేల్పు కిల్లిపోలమ్మతల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. నామినేషన్ వేసే ముందు అమ్మవారిని దర్శించుకోవటం అచ్చెన్నాయుడి ఆనవాయితీ. శ్రీకాకుళం జిల్లా టెక్కలి టీడీపీ అభ్యర్థిగా అచ్చెన్నాయుడు ఈ నెల 22న నామినేషన్ దాఖలు చేయనున్నారు. ముందుగా ఆనవాయితీ ప్రకారం అమ్మవారిని దర్శించుకున్నట్లు అచ్చెన్నాయుడు తెలిపారు.



# ఆలయంలో భువనమ్మ ప్రత్యేక పూజలు







కుప్పం (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి కుప్పంలోని కదిరి లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భువనేశ్వరికి ఆలయ కమిటీ పెద్దలు మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూఆలయంలో భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందించారు.

ఆలయం వద్ద కుప్పం మున్సిపాలిటీ, సాంబగుట్టపల్లి గ్రామస్తులు సూపర్ సిక్స్ పథకాలను ప్రతిబింబిస్తూ వినూత్నంగా ఏర్పాటు చేసిన 74కేజీల భారీ కేక్ ను భువనేశ్వరి కట్ చేశారు. కార్యక్రమంలో సాంబాగుట్టపల్లి గ్రామస్తులు, కుప్పం మున్సిపాలిటీ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





# కుప్పం అన్న క్యాంటీన్‌లో భువనమ్మ అన్నదానం

కుప్పం (చైతన్యరథం): కుప్పం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో టీడీపీ కార్యకర్తలు నడుపుతున్న అన్న క్యాంటీన్ వద్ద టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. అన్న క్యాంటీన్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కేక్ ను భువనేశ్వరి కట్ చేశారు. పేదవారికి అన్న క్యాంటీన్ లో అన్నదానం చేశారు. క్యాంటీన్ నిర్వాహకులను భువనేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు.







భువనేశ్వరి బస కేంద్రంలో..

# చంద్రబాబు జన్మదిన వేడుకలు



కుప్పం (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు కుప్పం పీఈఎస్ మెడికల్ కాలేజీ లోని నారా భువనేశ్వరి బస కేంద్రంలో శనివారం ఘనంగా జరిగాయి. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవి నాయుడు, భువనేశ్వరి టీమ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. రవి నాయుడు ఏర్పాటు చేసిన కేక్‌ను భువనేశ్వరి కట్ చేసి టీమ్ సభ్యులకు పంచారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, డాక్టర్ సురేష్, భువనేశ్వరి టీమ్, కుప్పం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# మూడో రోజూ జోరుగా నామినేషన్లు

- ఎమ్మెల్యే స్థానాలకు 227, ఎంపీ స్థానాలకు 37
- ఎమ్మెల్యే సీట్లలో టీడీపీ అభ్యర్థులు పరిటాల, కోట్ల
- వైసీపీ నుండి మంత్రి రజనీ, వల్లభనేని వంశీ, వాసుపల్లి గణేష్
- ఎంపీ అభ్యర్థులుగా వైఎస్ షర్మిల, బి.కె.పార్థసారధి, చెవిరెడ్డి నామినేషన్

అమరావతి,చైతన్యరథం: నామినేషన్ల పర్వం ప్రారంభమయి మూడో రోజైన శనివారం నాడు కూడా జోరుగానే నామినేషన్లు దాఖలు అయ్యాయి. అయితే ప్రధాన పార్టీల నుండి అతి తక్కువ మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా ఇతర పార్టీల నుండి ఎక్కువ మంది దాఖలు చేశారు. 119 ఎమ్మెల్యే స్థానాలకు గాను 227 నామినేషన్లు దాఖలు అయ్యాయి. 18 ఎంపీ స్థానాలకు గాను 37 నామినేషన్లు పడ్డాయి. ఎమ్మెల్యే సీట్లుకు నామినేషన్ వేసిన వారిలో టీడీపీ నుండి పరిటాల సునీత, కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి, గల్లా మాధవి ఉన్నారు. ఇక వైసీపీ నుండి మంత్రి విడుదల రజనీ, వల్లభనేని వంశీ, కోలగట్ల వీరభద్రస్వామి, వాసుపల్లి గణేష్, బి.మధుసూధన్‌రెడ్డి ఉన్నారు. ఒక ఎంపీ స్థానాలకు వచ్చేసరికి కాంగ్రెస్‌పార్టీ నుండి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడప పార్లమెంట్ స్థానానికి నామినేషన్ వేశారు. టీడీపీ నుండి హిందూపూర్ పార్లమెంట్ స్థానానికి బి.కె. పార్థసారథి, వైసీపీ నుండి ఒంగోలు పార్లమెంట్ స్థానానికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నామినేషన్ వేశారు.

**ఎమ్మెల్యే స్థానాలకు నామినేష్ వేసిన టీడీపీ అభ్యర్థులు**

| క్రసం. | నియోజకవర్గం | అభ్యర్థి |
|---|---|---|
| 1. | నరసన్న పేట | భగ్గు రమణమూర్తి |
| 2. | చోడవరం | కె.ఎస్.ఎన్.ఎస్. రాజు |
| 3. | గుంటూరు వెస్ట్ | గల్లా మాధవి |
| 4. | దర్శి | గొట్టిపాటి లక్ష్మీ |
| 5. | డోన్ | కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి |
| 6. | అలూరు | బి. వీరభద్రగౌడ్ |
| 7. | రాప్తాడు | పరిటాల సునీత |

ఎంపీ స్థానాలకు నామినేషన్ వేసిన టీడీపీ అభ్యర్థులు

| క్రసం. | నియోజకవర్గం | అభ్యర్థి |
|---|---|---|
| 1. | హిందూపూర్ | బి.కె.పార్థసారధి |
| 2. | నంద్యాల | బైరెడ్డి శబరి |





# పరదాల మహారాణిని ఇంటికి పంపే సమయం వచ్చేసింది

- విద్యార్థులతో పెట్టుకుంటే ఏమవుతుందో జగన్ తెలుసుకోవాలి
- ఎన్డీయే పాలనలో అవినీతి జగన్ జైలుకెళ్లడం ఖాయం
- మోదీతో చెప్పి జగన్‌కు ప్రత్యేక జైలు సదుపాయం కల్పిస్తాం
- క్రిస్టియన్ల హక్కులకు ఏ మాత్రం భంగం కలగనివ్వం
- రాజానగరం వారాహి విజయభేరీ సభలో పవన్ కళ్యాణ్



అమరావతి, చైతన్యరథం: 'రాష్ట్ర పరదాల మహారాణిని శుక్రవారం ఆదిత్య కళాశాల విద్యార్థులు బస్సు యాత్రలో ఏదో అన్నారని కోపం వచ్చింది. విద్యార్థులతో పెట్టుకుంటే ఏమవుతుందో మహారాణి తెలుసుకుంటే మంచిది. ఈ పరదాల మహారాణి బయటకు వస్తే... విద్యార్థులంతా జేజేలు కొడతారని భావించారు. విద్యార్థులు వేరుగా స్పందించడంతో ఇప్పుడు వారిని ఇబ్బందులు పెట్టే చర్యలకు దిగారు. ప్రజలు అన్నీ చూస్తున్నారు. ఈ మహారాణిని ఇంటికి పంపడానికి ప్రజలు ఎప్పుడో సిద్ధమై ఉన్నార'ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. శాడిస్టిక్ మనస్తత్వం ఉన్న జగన్ కలుగులో ఎలుక లాంటి వాడు.. ఎవరికి పేరు వచ్చినా తట్టుకోలేని స్వభావం. ఒక విచిత్రమైన మెంటాలిటీతో చిత్ర పరిశ్రమను సైతం రాజకీయాల్లోకి లాగాలని చూశారని వ్యాఖ్యానించారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుదల విషయంలో ఎంతో హుందాగా ముఖ్యమంత్రితో మాట్లాడానికి వచ్చిన అభిమాన హీరోలను సైతం గేటు దగ్గర నుంచి నడిపించి, కనీసం భోజనం కూడా పెట్టకుండా కించపరిచి ఆనందం పొందిన వ్యక్తి అని అన్నారు. అజాత శత్రువుగా సినిమా పరిశ్రమలో ఉండే చిరంజీవిని సైతం కించపరిచారన్నారు. శనివారం రాజానగరంలో వారాహి విజయభేరి బహిరంగ సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "ఉదయం లేస్తే మనందరికీ నీతులు చెప్పే ముఖ్యమంత్రి గత ఐదేళ్లుగా బెయిల్ మీద ఉన్నాడు. 38 కేసులు ఎదుర్కొని 16 నెలలు చిప్పకూడు తిన్న వ్యక్తి. ప్రతి శుక్రవారం వాయిదా ఎలా ఎగ్గొట్టాలి అని వణుకుతూ ఉంటాడు. రాబోయే ఎన్డీఏ ప్రభుత్వంలో జగన్ అవినీతి విషయంలో మళ్లీ జైలు కెళ్లడం ఖాయం. జగన్ ఎక్కడ కోరుకుంటే అక్కడ.. ప్రధాని నరేంద్ర మోదీతో చెప్పి ప్రత్యేక జైలు ఏర్పాటు చేస్తాం. అవినీతి పరులను వదలమని రాజస్థాన్ రాష్ట్రంలో నిర్వహించిన సభ సాక్షిగా చెప్పిన నరేంద్ర మోదీ గ్యారెంటీతో జగన్ జైలుకు వెళ్లడం ఖాయం" అని స్పష్టం చేశారు.

### వైసీపీ రహిత రాష్ట్రం కోసమే కూటమి

"ఈసారి రాష్ట్రంలో వైసీపీ పరిపాలన వస్తే రాష్ట్రం పూర్తిగా నాశనం కావడం ఖాయం అని తెలిసే మొదట నుంచి వైసీపీ రహిత రాష్ట్రం కోసం ప్రయత్నిస్తున్నాను. 2019 తర్వాత జనసేన పార్టీ బలం భారీగా పెరిగింది అని తెలిసినా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు.. మళ్లీ జగన్ రాకూడదు.. రాష్ట్రం నాశనం కాకూడదు అనే లక్ష్యంతోనే ఎన్నికలకు వెళ్తున్నాం. గోదావరి జిల్లాల్లో చాలా నియోజకవర్గాల్లో జనసేన నెంబర్ వన్ స్థానంలో ఉండి కూడా వెనక్కి తగ్గాం. ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలుసుకొని పదునైనా వ్యూహాలతో ముందుకు వెళ్తున్నాం" అని పవన్ పేర్కొన్నారు.

### క్రిస్టియన్లపై ఈగ వాలనివ్వను

"అన్ని మతాలను సంపూర్ణంగా నమ్మేవాడిని. అన్ని కులాలను గౌరవించే వాడిని. నా భార్య కూడా రష్యన్ క్రిస్టియన్ ఆర్థోడక్స్ విధానాలు పాటిస్తారు. నా పిల్లలకు సైతం మీరు ఏ మతాన్ని ఎంచుకున్న పర్వాలేదని, దానికి ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పిన వ్యక్తిని. జగన్ ఇప్పుడు రాష్ట్రంలో కొత్త పుకారు తీసుకొస్తున్నాడు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే... క్రిస్టియన్లకు కష్టకాలం తప్పదని తన బృందంతో ప్రచారం చేయిస్తున్నాడు. నేను మనస్ఫూర్తిగా అన్ని కులాలను సమంగా చూసే వ్యక్తిని. జగన్ జెరూసలెం ఎప్పుడు వెళ్లాడో తెలియదు కానీ నేను ఆయన కంటే ముందే జీసస్ నడియాడిన ప్రాంతాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో దర్శించినవాడిని. పిఠాపురం నియోజక వర్గానికి మొదటసారి వచ్చిన సందర్భంగా కూడా చారిత్రక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ్ ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశాను. క్రిస్టియన్ సోదరులకు మనస్ఫూర్తిగా ఒకటే చెబుతున్నాను. మీ హక్కులకు, రక్షణకు ఏమాత్రం భంగం కలిగినా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సాక్షిగా పూర్తిగా అండగా నిలబడే బాధ్యత నేను తీసుకుంటాను. క్రిస్టియన్ సోదరులు జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలి" అని పవన్ కళ్యాన్ పిలుపునిచ్చారు.

### కాపులకు ఈబీసీ రిజర్వేషన్లు తొలగించిన వ్యక్తి జగన్

"ఆర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలకు కేంద్ర ప్రభుత్వం కల్పించిన 5 శాతం రిజర్వేషన్లను జగన్ అధికారంలోకి రాగానే తొలగించిన వ్యక్తి. కాపులకు ప్రతి అంశంలోనూ అన్యాయం చేసిన వ్యక్తి. ఏటా కాపు కార్పొరేషన్‌కు రూ. 2 వేల కోట్లు ఇస్తానని చెప్పి నిధులను దారి మళ్లించిన పాలకుడు. ఆఖరికి కాపు కార్పొరేషన్ కార్యాలయంలో టైపిస్ట్‌కు కూడా జీతం ఇవ్వలేని దుస్థితికి తీసుకొచ్చాడు. తూర్పుగోదావరి లో జగన్ పర్యటించినప్పుడు కాపులకు రిజర్వేషన్ కల్పించలేను అని చెప్పినా కాపు నాయకులు మద్దతు ఇచ్చారు. 2014 -19 మధ్య అమలైన ఈబీసీ రిజర్వేషన్లు జగన్ పాలన మొదలు కాగానే ఎందుకు రద్దయ్యాయో జగన్ ను కాపు నాయకులు అడగాలి. ప్రతి దానికి నన్ను తిట్టడం మానేసి ... కాపుల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మంచి చేసే 5 శాతం రిజర్వేషన్ ఎందుకు తీసేశావు జగన్ అని అడగాలి. దీనికి జగన్ తో పాటు వైసీపీలో గెలిచిన కాపు ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలి. కాపు నేస్తం లబ్ధిదారులను కూడా భారీగా తగ్గించారు. 65 లక్షల మందికి పథకం అమలు కావాల్సి ఉండగా కేవలం 2.35 లక్షల మందికి మాత్రమే పథకం అమలవుతోంది. కాపు నేస్తంలో రూ. 354 కోట్లు లబ్ధిదారులకు అందించి ప్రచారానికి రూ. 200 కోట్లు ఖర్చు చేశారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తును తీసుకొని వాటిని మూలన పడేశారు" అని పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు.

# వైఎస్ జగన్ నుండి రూ.82 కోట్లు అప్పు తీసుకున్న షర్మిల

- వదిన భారతీకి రూ.19 లక్షల బకాయి
- మొత్తం షర్మిల కుటుంబ ఆస్తులు రూ.182 కోట్లు
- స్థిరాస్తుల కన్నా చరాస్తులే ఎక్కువ
- రూ. 8 కోట్లకు బంగారు, వజ్రాభరణాలు
- ఎన్నికల అఫడవిట్‌లో వెల్లడి



అమరావతి, చైతన్యరథం: కడప లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున శనివారం నామినేషన్ వేసిన వైఎస్ షర్మిల తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల, అప్పుల వివరాలను పొందుపరిచారు. ఆ అఫడవిట్ ప్రకారం షర్మిల మొత్తం కుటుంబ ఆస్తులు 182 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. ఇందులో షర్మిల పేరు మీద 133 కోట్ల రూపాయల ఆస్తులు ఉండగా ఆమె రూ. 82.77 కోట్ల రూపాయల అప్పులు కూడా ఉన్నాయి. ఈ అప్పును తన అన్న వైఎస్ జగన్, వదిన భారతీ నుండి తీసుకున్నట్లు అఫడవిట్‌లో వెల్లడించారు.

తన అన్న జగన్ నుండి 82,58,15,000 రూపాయలను అప్పులగా తీసుకున్నట్లు ప్రకటించారు. అదే విధంగా తన వదిన భారతీ రెడ్డి నుండి 19,56,682 రూపాయలను అప్పుగా తీసుకున్నట్లు చూపించారు. మొదటి సారిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న షర్మిల తన ఆస్తులను తొలిసారి ప్రకటించారు. షర్మిల మీద మొత్తం 8 కేసులు ఉండగా అందులో ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులు కూడా ఉన్నాయి.

### స్థిరాస్తుల కన్నా చరాస్థులే ఎక్కువ

వైఎస్ షర్మిలకు ఉన్న 133 కోట్ల రూపాయల ఆస్తుల్లో చరాస్తులే అత్యధికంగా 123 కోట్ల రూపాయల వరకు ఉన్నాయి. వీటిల్లో బ్యాంక్‌లో ఉన్న డిపాజిట్లు, వివిధ కంపెనీల్లో ఉన్న షేర్లు, ఇతరులకు ఇచ్చిన అప్పులు ఉన్నాయి. ఇక స్థిరాస్తిగా 9.29 కోట్ల రూపాయలను చూపించారు. ఇందులో కడపలో ఉన్న ఇక ఇల్లు తోపాటు ఇతర ఆస్తులను వెల్లడించారు. షర్మిలకు 3.69 కోట్ల రూపాయల బంగారు ఆభరణాలు ఉన్నాయి. మరో 4.61 కోట్ల రూపాయల విలువ చేసే వజ్రాభరణాలు కూడా ఉన్నాయి. ఇవి కాక తన భర్త అనిల్‌కు దాదాపు 30 కోట్ల రూపాయల అప్పులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. షర్మిలకు ఏటా వచ్చే ఆదాయం 97 లక్షల రూపాయల దాకా ఉంది.

### అనిల్ పేరిట రూ.50 కోట్ల ఆస్తులు

షర్మిల భర్త అనిల్ పేరిట రూ.50 కోట్ల రూపాయల వరకు ఆస్తులు ఉన్నట్లు చూపించారు. వీటిల్లోనూ దాదాపు 45 కోట్ల రూపాయలు చరాస్తులుగానే ఉన్నాయి.

మరో నాలుగు కోట్ల రూపాయల స్థిరాస్తులు ఉన్నాయి. అనిల్‌కు రూ. 81.6 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, 42 లక్షల రూపాయల విలువ చేసే వజ్రాభరణాలు ఉన్నాయి. కాగా అనిల్ తన భార్య షర్మిల నుండి రూ.30 కోట్ల రూపాయల అప్పును తీసుకున్నారు. అలాగే తన అత్తమ్మ వైఎస్ విజయలక్ష్మీ నుండి 40 లక్షలు, ఎన్.రతన్ అనే వ్యక్తి నుండి 50 లక్షల రూపాయలు అప్పు తీసుకున్నట్లు చూపించారు. అనిల్ సంవత్సరాదాయం రూ.3 లక్షలుగా వెల్లడించారు.

# తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన దార్శనికుడు చంద్రబాబు

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**- టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ**

**గుడివాడ (చైతన్యరథం):** రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ స్టేడియం నుండి గుడివాడ ప్రధాన వీధుల గుండా టీడీపీ కార్యాలయం వరకు 4వందల సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, పార్టీ శ్రేణులతో కలిసి చంద్రబాబు పుట్టినరోజు కేక్‌ను వెనిగండ్ల రాము కట్ చేశారు. కుటుంబ సమేతంగా సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద ప్రారంభమైన సైకిల్ ర్యాలీ - నెహ్రూ చౌక్, నాగవరప్పాడు ఎన్టీఆర్ విగ్రహం, రాజేంద్రనగర్ ఈ సేవ రోడ్డు,రాజేంద్ర నగర్, ఎన్టీఆర్ కాలనీ, గుడ్ మెన్ పేట, ముబారక్ సెంటర్, పెద ఎరుకపాడు, బేతవోలు, జగన్నాధపురం, వరల వీధి మీదుగా ఏలూరు రోడ్డులోని టీడిపి కార్యాలయం (ప్రజా వేదిక) వరకు సాగింది. వెనిగండ్ల రాము మాట్లాడుతూ..చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా నేడు గుడివాడ ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. అభివృద్ధి ప్రదాత చంద్రబాబు అని రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే రాష్ట్రం పురోగాభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు. సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.



**ఉంగుటూరులో..** నారాయణపురం జనసేన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉమ్మడి కూటమి సమావేశంలో జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు పత్సమట్ల ధర్మరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

అనంతరం జరిగిన ఉమ్మడీ సమావేశంలో 22వ తేదీన ఉంగుటూరు నియోజకవర్గంలో జరుగు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అదేరోజు అనగా 22వ తేదీన కూటమి తరఫున ఏలూరు పార్లమెంటు అభ్యర్థిగా తెలుగుదేశం తరపున పోటీచేస్తున్న పుట్టా మహేష్ కుమార్ నామినేష కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. అలాగే 23వ తేదీన కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన ఉంగుటూరు నియోజకవర్గ అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు నామినేషన్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



**కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సత్యానందరావు**

**కొత్తపేటలో..** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడి పుట్టినరోజు సందర్భంగా కొత్తపేట నియోజకవర్గంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు కట్ చేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయకత్వంలో రెండుమూడేళ్లలో ఏపీ అగ్రగామి కాబోతుంది

**: టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్**



**విజయవాడలో..** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు శనివారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల తరుపున చంద్రబాబుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చంద్రబాబు జన్మదినం సందర్భంగా కేశినేని శివానథ్, జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్ తో కలిసి కేక్ కట్ చేశారు. కార్యకర్తలకు, మీడియా మిత్రులకి శివనాథ్ స్వయంగా స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ చంద్రబాబు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని..వచ్చే ఏడాది ముఖ్యమంత్రి గా చంద్రబాబు జన్మదిన వేడుకలు ఇంకా ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. దేశంలోనే కాదు, ప్రపంచంలో కూడా గుర్తింపు సంపాదించుకున్న నాయకుడు చంద్రబాబు.. రాబోయే ఎన్నికల్లో ఎన్డీయే అధికారంలోకి రాబోతుంది..చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారని చెప్పారు. ఆయన రెండు మూడేళ్లల్లో ఈ గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామి రాష్ట్రంగా దేశంలో నిలబెడతారన్నారు. తమలాంటి నాయకులకి, కార్యకర్తలకు క్రమశిక్షణ నేర్పించి, సేవతత్వం బోధించే స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు.

## వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో ..



**పామర్రులో..** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా పామర్రు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి సంతోషాన్ని పంచుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజికాభివృద్ధి, సంక్షేమ పాలన అందించిన ప్రజా నాయకుని అడుగు జాడల్లో నడవడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు అత్యంత ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు నాయుడు లాంటి నాయకునితో పని చేసే అదృష్టం రావడం సంతోషంగా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని, గెలిపించుకుని గౌరవ సభలో మళ్లీ ముఖ్యమంత్రిగా కూర్చోబెట్టి ఈ పుట్టిన రోజు కానుకను అందిస్తామని వర్ల కుమార్ రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్,మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పమిడిముక్కల మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, టౌన్ కార్యదర్శి మంతెన రామాంజనేయులు,మోటూరి సుబ్బయ్య, లింగమనేని బాబురావు, రాష్ట్ర తెలుగుయువత నాయకులు పానుగంటి సందీప్,పార్లమెంట్ నాయకులు దేవా వేణు,నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు కేదరాశిపల్లి శ్రీనివాస్,జేజి బాబు,మనోజ్, చాట్ల చిన్న రమేష్, గణేష్, కొడాలి నాని, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో ..



**శ్రీశైలంలో..** టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా 75 కిలోల భారీ కేక్ కటింగ్ నిర్వహించి వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు రాజన్న ను ఘనంగా సన్మానించారు. బుడ్డా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి సూపర్ షాక్ తగిలిందని.. అపార్టీకి చెందిన ఆత్మకూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు తిరుపతయ్య, యువ నాయకుడు శివరామ కృష్ణలు ఆపార్టీకి రాజీనామా చేశారన్నారు. అనంతరం శనివారం వారి స్వగృహం నందు మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజన్న కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## సవితమ్మ ఆధ్వర్యంలో బాబు జన్మదిన వేడుకలు



**పెనుకొండలో..** నవ్యాంధ్ర సృష్టికర్త,అమరావతి నిర్మాత ,ఆంధ్రుల ఆరాధ్యదైవం ,నిత్య కృషీవలుడు, దక్షిణ కొరియా దిగ్గజం కియా కార్ల పరిశ్రమ నిర్మాణ కారకుడు ,అపర భగీరథుడు , గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా అనంతపురం జిల్లా ప్రజల జలదాహం తీర్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా పెనుకొండ నియోజకవర్గ పరిగి మండలం బారెడ్డిపల్లి వద్ద శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు చంద్రబాబునాయుడు పేరిట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రంగరాజు పల్లి పంచాయతీ పాపిరెడ్డిపల్లి పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

## సామకోటి ఆధ్వర్యంలో ..



**పుట్టపర్తిలో..** ఒక అద్భుతమైన మహా నగరాన్ని మరో హైదరాబాద్ ను అమరావతిలో తయారు చేయాలన్న ఆశయ సాధనతో ముందుకు సాగుతున్న మన నవ్యాంధ్ర రూపకర్త నారా చంద్రబాబు నాయుడుకి 75వ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల అధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## మళ్లీ పుట్టినరోజుకి బాబుని ముఖ్యమంత్రిగా చూస్తాం : బాబ్జి



**విశాఖలో..** మళ్ళీ పుట్టినరోజుకి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చూస్తాం అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదినోత్సవ సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ లోక్ సభ అభ్యర్థి భరత్ అధ్యక్షులు గండి బాబ్జి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా భాగ్య మాట్లాడుతూ.. 75 సంవత్సరాల వయసులో కూడా ఆయన ఉత్తేజంతో ఎన్నికల సమయాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆయన పోరాటానికి మనమందరం అండగా నిలిచి వచ్చే జన్మ దినోత్సవానికి ముఖ్యమంత్రిగా మనం చంద్రబాబుని చూడాలని అన్నారు . జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శులు లోడగల కృష్ణ పుచ్చా విజయ కుమార్ లీగల్ సెల్ అధ్యక్షులు బత్తి రాజశేఖర్ సీతంరాజ సుధాకర్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# లక్ష ఎకరాలకు నీళ్లు అన్నావ్..

# సెంటు భూమికి కూడా నీరు ఇవ్వలేదు : పరిటాల సునీత

- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు
- ఎస్సీలు, బీసీలపై చేసిన దాడులకు ప్రతిఫలం అనుభవిస్తావ్
- నువ్వు చెత్త అన్నావ్.. మేము బంగారు చేసి చూపిస్తాం
- ప్రత్యేక జీఓల ద్వారా చెరువులు నింపిన చరిత్ర మాది అన్న సునీత
- పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు.. గ్రామాల్లో పెరుగుతున్న అదరణ



**రాప్తాడు (చైతన్యరథం) :** లక్ష ఎకారలకు సాగునీరు ఇచ్చానన్నావ్... కనీసం నియోజకవర్గంలో ఒక్క సెంట్ భూమిని కూడా తడపలేదని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాప్తాడు మండలంలో ఆమె విస్తృతంగా పర్యటించారు. గాండ్లపర్తి, వరిమడుగు, బండమీదపల్లి, మరూరు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. గ్రామాల్లో బాణ సంచాకాల్చి, గజ మాలలతో, పూల వర్షంతో సునీతకు స్వాగతం పలికారు. రోడ్ షోలు, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదినం సందర్భంగా గాంఢ్లపర్తిలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జై చంద్రబాబు అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మరోవైపు ప్రచారంలో సునీత టీడీపీ హయాంలో తాము ఏం చేశామన్నది వివరించారు. అలాగే ఈ ఐదేళ్లల్లో గ్రామాల్లో ఎంత అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయో కూడా తెలియజేశారు. బండమీదపల్లి చెరువుకు నీరందించేందుకు ప్రత్యేక జీఓ తీసుకొని వచ్చామని.. 8కోట్లతో హంద్రీనీవా నుంచి నీరు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఒక్క ప్రధాన రోడ్డు తప్ప మిగిలిన అన్ని పనులు చేసినట్టు తెలిపారు. అది కూడా పనులు ప్రారంభించామని కానీ ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో చేయలేకపో యామన్నారు. 2019లో అధికారంలోకి వచ్చి ఉంటే కచ్చితంగా ప్రతి గ్రామానికి నీరు అందించేడమే కాకుండా రోడ్ల సమస్య లేకుండా చేసేవారమన్నారు. కానీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాయ మాటలు చెప్పి దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చి చేసిందేమి లేదన్నారు. తన సొంత ఆస్తులు పెంచుకోవడం.. బీసీలు, ఎస్సీల పై దాడులు చేయించడం.. మళ్లీవారిపైనే కేసులు పెట్టించారన్నారు. మీరు చేసిన పనులకు బీసీలు, ఎస్సీ, ఎస్టీలు ఎంత ఆగ్రహంగా ఉన్నారో ఎన్నికల రోజు తెలుస్తుందన్నారు. కనగానపల్లిలో కొందరు బోయలు, కురుబలు మా పార్టీలో చేరితే వారిని చెత్త అంటావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ చెత్తే రేపు బంగారం అవుతుందన్నారు. రైతుల గురంచి ప్రకాష్ రెడ్డి ఏ రోజు ఆలోచించిన పాపాన పోలేద న్నారు. ఆయన ఒక రైతు అయితే రైతు గురించి ఆలోచిస్తాడని.. కానీ ఏ రోజు రైతు కష్టం ఆలోచించిన వ్యక్తి కాదన్నారు. తాము అధికారంలోకి రాగానే కచ్చితంగా పేరూరు డ్యాంకు నీరు తీసుకొచ్చి.. ప్రతి చెరువుకు నీరందిస్తామని సునీత హామీ ఇచ్చారు..

**తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న వలసలు**

వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు ఎంత ఆపాలని చూసినా ఆ పార్టీ నాయకులు ఉండటం లేదని మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యానించారు. తాజాగా రాప్తాడు మండలం గాండ్లపర్తి గ్రామంలో సునీత ప్రచారం నిర్వహించిన సమయంలో వైసీపీకి చెందిన 15కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ సునీత కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ప్రకాష్ రెడ్డి సోదరులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని.. ఎవరైనా సరే ధైర్యంగా పార్టీలోకి రావచ్చన్నారు. ప్రతి ఒక్కరికీ పరిటాల కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీలోకి చేరిన వారిలో డొక్కా కల్పన, గొరవ ప్రసాద్, కోరే పోతలయ్య, డొక్కా శంకర్, గొరవ రాజేష్, డొక్కా గోపాల్, డొక్కా సుధాకర్, అక్కమ్మ, అంజనమ్మ, కావేరి, కాంతమ్మ, మల్లేశ్వరి తదితరులు ఉన్నారు.

## నేను ప్రజల గుండెల్లో ఉంటా : పొంగూరు నారాయణ

- రూ. 5,260 కోట్లతో నెల్లూరులో ఎన్నో అభివృద్ధి పనులు చేశా
- నారాయణకి ఘన స్వాగతం పలికిన ప్రజలు, తెలుగు తమ్ముళ్లు
- 5వ డివిజన్‌లో విజయవంతంగా మినీ ర్యాలీ

నెల్లూరు (చైతన్యరథం): 2014లో రూ. 5,260 కోట్లతో నెల్లూరు నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశానని అందుకే నేను ఇప్పటికీ ప్రజల గుండెల్లోనే ఉన్నానని మాజీ మంత్రి నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరునారాయణ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణ అధ్వర్యంలో నెల్లూరు నగరం 5వ డివిజన్ సత్యనారాయణపురంలో మినీ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన కుమార్తె సింధూర, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో కలిసి ప్రచార రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా...నారాయణకి డివిజన్‌లోని ప్రజలు, తెలుగు తమ్ముళ్లు అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ప్రచార రథంపై నారాయణ ముందుకు సాగుతూ... మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి... నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ఈ డివిజన్‌లో అధిక శాతం చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. వీళ్ల జీవన శైలి కూడా చాలా దయనీయంగా ఉంటుందన్నారు. వీరందరిని డెవలప్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని చెప్పారు. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం వల్ల కొంత సపోర్ట్ ఉంటుందని...కానీ అది పర్మినెట్ సొల్యూషన్ కాదన్నారు. పేదలు, నిరుపేదలు డెవలప్ కావాలంటే... వారందరికి చక్కగా ఎడ్యుకేషన్ వచ్చేలా చూడాలన్నారు. అలాగే వారి స్కిల్ డెవలప్ చేయించా లన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద...చిన్న చిన్న పనులు చేసుకునే వారికి పరికరాలు అందించి వారి ఆర్థకాభివృద్ధికి అండగా నిలిచామని గుర్తు చేశారు. ఇలాంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి అసలు లేదని ఎద్దేవా చేశారు. జగన్ దెబ్బకి బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇలా ఎంతో మంది మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారన్నారు. దీని కారణంగా చిన్న చిన్న పనులు చేసుకునే వారికి పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతారన్నారు. ఈ ప్రభుత్వంలో అన్నీ వ్యవస్థలు కుంటిపడిపోయాయని తెలిపారు. రియల్ ఎస్టేట్ బాగా జరిగితే...బిల్డింగ్‌ల సంఖ్య పెరుగుతాయని...ఆటోమెటిక్‌గా ప్రభుత్వానికి ట్యాక్స్ లు, జీఎస్టీలు వస్తాయని...అప్పుడు ఆదాయం పెరుగుతుందన్నారు. వచ్చిన ఆదాయంతో... కొంత భాగం అభివృద్ధి చేయవచ్చని...మరి కొంత భాగం పేదల సంక్షేమానికి ఉపయోగించవచ్చని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోతే యువత భవిష్యత్ శూన్యమన్నారు. ఏ ప్రభుత్వమైనా పిల్లల భవిష్యత్‌ను దృష్టి పెట్టుకొని...అభివృద్ధి చేయాలన్నారు.

కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... నెల్లూరు సిటీలో ఏ ప్రాంతానికి వెళ్లి...ప్రజల నుంచి ఒకటే మాట నారాయణ... నారాయణ అని అంటున్నారన్నారు. నెల్లూరులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత...భారతదేశంలోనే ఒక్క నారాయణకే దక్కుతుందన్నారు. ప్రజలు అడగకుండానే ఎన్నో చేశారని...ఇక గెలిపిస్తే...ఇంకా ఎంత అభివృద్ధి చేస్తారన్నది ప్రజలే అర్థం చేసుకుంటున్నారన్నారు. ఒక్క అవకాశం అన్నీ మొత్తం చూపించే శాడని ఎమ్మెల్యే అనిల్‌పై సెటైర్లు వేశారు. 2014 నుంచి 2019 వరకు నారాయణతోపాటు ఆయన కుటుంబ సభ్యులపైన అక్రమ కేసులు పెట్టారని...అయన్ని భయ పెట్టాలని వైసీపీ నాయకులు అనుకున్నారని...ఆయన భయపడే రకం కాదని భయ పెట్టే రకమని చురకలంటించారు. ఆయన ఇలాంటి బెదిరింపులు ఎన్నో చూశారని ఎద్దేవా చేశారు. నెల్లూరు నగరం ఒక తమిళనాడు, ఒక బెంగుళూరు...ఒక హైదరాబాద్ లాంటి మహానగరాలుగా మారాలంటే...ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి...ఎమ్మెల్యేగా నారాయణ్ని, ఎంపీగా వేమిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చివరగా...ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యలపై కోటంరెడ్డి ఘాటుగా స్పందించారు. ఏ2 దొంగ అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. నారాయణ, వీపీఆర్‌లను మరో సారి విమర్శిస్తే...తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని విజయసాయిరెడ్డిని కోటంరెడ్డి హెచ్చరించారు.



## రాప్తాడులో నామినేషన్ సందడి

- ముందుగా యల్లమ్మ దేవస్థానం, పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు
- రాప్తాడులోని తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేసిన సునీత, శ్రీరామ్



రాప్తాడు (చైతన్యరథం): నియోజవకవర్గంలో నామినేషన్ సందడి ప్రారంభమైంది. ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత నామినేషన్ వేశారు. ఆమెతో పాటు ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా రామగిరి మండలం వెంకటాపురంలోని ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి పరిటాల రవీంద్ర ఘాట్ లో కూడా పూజలు నిర్వహించారు. అలాగే పరిటాల ఘాట్ దగ్గర నామినేషన్ పత్రాలపై సంతకాలు చేసి, రాప్తాడు తహసీల్దార్ కార్యాలయంలో పరిటాల సునీతతో పాటు శ్రీరామ్ ఒక్కో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఇవాళ మంచి రోజు కావడంతో నామినేషన్ దాఖలు చేసినట్టు వివరించారు. ఈనెల 25న మరోసారి భారీ జన సందోహం నడుమ నామినేషన్లు వేయనున్నట్లు తెలిపారు. రాప్తాడులో ఈసారి భారీ మెజార్టీతో గెలుస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

## వైసీపీని వీడి టీడీపీలోకి చేరిన 40 కుటుంబాలు



పెనుకొండ (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పులేరు పంచాయతీ టీడీపీ నాయకులు నరేష్ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. రొద్దం మండలం కలిపి పంచాయతీ ఎస్సీ కాలనీ నుండి టీడీపీ యువనాయకులు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు వైసీపీ పార్టీ వీడి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. వారందరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సవితమ్మ ఆహ్వానించారు. పరిగి మండలం బిందునగర్ నుండి వైసీపీ పార్టీ వీడి ఎల్‌బిసీ రామాంజనేయులు సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరారు..

## దళిత దిగ్గజం కాకు శ్రీనివాసులు, డాక్టర్ మురళి నిమ్మకాయల టీడీపీ తీర్థం..!



**వింజమూరు (చైతన్యరథం):** దళిత దిగ్గజం కాకు శ్రీనివాసులు (లా ఆఫీసర్) డాక్టర్ మురళి నిమ్మకాయల వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వింజమూరు మండల కేంద్రంలోని ప్రధాన తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో దళిత నాయకుడు అయిదు రాష్ట్రాల లా ఆఫీసర్ దళిత నాయకులతో, మరియు డాక్టర్ మురళి తన అనుచర వర్గంతో నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కాకు శ్రీనివాసులకు, డాక్టర్ మురళికి వేమిరెడ్డి ,కాకర్ల తెలుగుదేశం కండువాలు కప్పి సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైసిపి పార్టీ ఆవిర్భావం ముందు తెలుగుదేశం కుటుంబ సభ్యులు మని అనివార్య పి కారణాల చేత పార్టీని వేడాల్సి వచ్చింది అన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరడంతో పుట్టింటికి వచ్చినంత ఆనందంగా ఉందన్నారు. తెలుగుదేశం గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి తనయుడు అని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఆదరిస్తే రాష్ట్రాన్ని అమ్మేదానికి సిద్ధమయ్యారు అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం అధికారంలోకి రావాలన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన పూర్తిగా విఫలమైందన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

- మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు
- టీడీపీ నాయకులు హాజరు

**ఉదయగిరి(చైతన్యరథం):** విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుని.. రాష్ట్రానికి దశాదిశాచూపిన నేతగా దేశవ్యాప్తంగా కీర్తింపబడుతున్నారని టీడీపీ ముఖ్యనాయకులు ప్రసంశించారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్‌లు హాజరయ్యారు.
టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మేకపాటి శాంత కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా పుట్టిన రోజు వేడుకలు చేస్తారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇంత ఘనమైన పుట్టినరోజు వేడుకలు జరపడం ఆయన మీద ఉన్న ప్రేమ అభిమానం అన్నారు. ఆంధ్రరాష్ట్రానికి పధ్నాలుగు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఐటీ రంగం అభివృద్ధి చెందిందంటే అది చంద్రబాబు నాయుడు గొప్పతనం అన్నారు. మే 13న జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఎండిపోయిందని అది చిగురించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. విజన్ ఉన్న నాయకుడు బాబు గారిని రాష్ట్రానికి దశాదిశాచూపిన నేతగా దేశవ్యాప్తంగా కీర్తింపబడుతున్నారన్నారు. ప్రజా సేవకులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ అని వారిని గెలిపించుకొని ఉదయగిరినిఅభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రచారం



నిర్వహించి తెలుగుదేశం విజయానికి కృషి చేయాలని తెలిపారు.
ముందుగా 74వ పుట్టినరోజు కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం శాలువా పూలమాలతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కాకర్ల సురేష్ ను కంభం విజయరామిరెడ్డిని వంటేరు వేణుగోపాల్ రెడ్డినిఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, వింజమూరు ఎంపీపీ మోహన్ రెడ్డి, ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న కలిగిరి మండల కన్వీనర్ బి వెంకటకృష్ణారెడ్డి, ఎల్ సి రమణారెడ్డి చీకుర్తి రవీంద్రబాబు, ఓబులాపురం ప్రసన్నకుమార్ , కొండాపురం మండల అధ్యక్షులు మామిళ్ళపల్లి ఓంకారం, బిజెపి ఉదయగిరి ఇంచార్జ్ కదిరి రంగారావు, జనసేన ఇంచార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, అంకినపల్లి ఓబుల్ రెడ్డి, వరికుంటపాడు మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రెడ్డి, కాకు ప్రసాద్ శ్రీనివాసులు, రాఘవ ఎస్ కే రియాజ్, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిప్రదాతకు జన్మదిన శుభాకాంక్షలు

- ఘనంగా నిర్వహించిన తెదేపా నేతలు

**వినుకొండ (చైతన్యరథం):** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74 వ జన్మదినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, నరసరావుపేట నియోజకవర్గ అభ్యర్థి చదలవాడ అరవింద్ బాబు పాల్గొని భారీ కేక్ కట్ చేసి నిండు నూరేళ్ళు ఆయుఆరోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ..** అభివృద్ధి ప్రదాత చంద్రబాబు నాయుడు ద్వారా నే రాష్ట్ర అభివృద్ధి పథంలో ఉంటుందని, ఐదేళ్లుగా సీఎం జగన్ రెడ్డి చేతిలో దగాపడ్డ వర్గాలన్నీ, చంద్రబాబు మద్దతు తెలుపుతున్నారన్నారు. బాబు గెలిస్తేనే యువతకు జాబ్ వస్తుంది, రాష్ట్రం అభివృద్ధి తో వెలిగిపోతుందన్నారు. సీఎం జగన్ ప్రభుత్వం పై కసి, చంద్రబాబు పై ప్రేమ ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తుందని, వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని బతికించేది చంద్రబాబే అన్నారు. రానున్న జరగబోయే ఎన్నికల్లో అధినాయ కుడు తన పై పెట్టిన బాధ్యతకు అనుగుణంగా అహర్నిశలు కష్టపడి జిల్లాలో ఉన్న పార్లమెంట్ మరియు ఏడు నియోజకవ ర్గాలను గెలిపించి చంద్రబాబు గారికి కానుకుగా ఇస్తానని, అలాగే చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యి వెంటిలేటర్ పై ఉన్న మన రాష్ట్రాన్ని బ్రతికిస్తారన్నారు.



**చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ..** ప్రపంచంలోనే తనకంటూ ఓ స్థానం ఏర్పాటు చేసుకుని దేశ విదేశాల నందు తన యొక్క ప్రాముఖ్యం చాటుకొని విడిపోయిన చిన్న రాష్ట్ర మైన ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ పటంలో ఒక అద్భుతమైన మహా నగరాన్ని మరో హైదరాబాద్ ను అమరావతిలో తయారు చేయాల న్న ఆశయ సాధనతో ముందుకు సాగుతున్న మన నవ్యాంధ్ర రూపకర్త నారా చంద్రబాబు నాయుడుని కొనియాడారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్సులు గోనుగుంట్ల కోటేశ్వ రరావు, వెన్నా సాంబశివ రెడ్డి, వేల్పుల సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శికనుమూరి బాజీ చౌదరి, రాష్ట్ర మహిళా నాయకురాలు నూర్జహాన్, సీనియర్ నాయకులు కడియాల వెంకట ేశ్వరరావు, మహిళా నాయకురాలు దాసరి ఉదయ్ శ్రీ, కోనూరి రాధిక, కనుమూరి లక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందునే బోండా ఉమాపై కేసు

- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందునే తెదేపా పోలిట్బ్యూరో సభ్యులు బోండా ఉమాపై అక్రమ కేసు పెట్టి ఇబ్బందిపెట్టాలని చూస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 15వ డివిజన్ రామలింగేశ్వరనగర్ కృష్ణవేణి రోడ్డులో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎం.పిగా కేశినేని చిన్నిని గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, బి.జె.పి నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ జగన్ కక్షపూరిత మనస్తత్వాన్ని మార్చుకోలేని స్థితిలో ఉన్నారని, బస్ యాత్రకు ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో రాళ్ళ దాడి నాటకానికి తెరతీశారన్నారు. ఇదే ప్రభుత్వంలో చంద్రబాబుపై రాళ్ళ దాడి చేస్తే తామంతా వెళ్ళి అప్పటి డిజిపి చవాంగ్ను కలిసి దానిపై చర్యలు తీసుకోవాలని కోరితే ఉన్నత స్థానంలో ఉన్న చవాంగ్ ప్రజస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ఉందని మాట్లాడిన సంఘటనలను గద్దె ఈ సందర్భంగా గుర్తుచేశారు. అమరావతి రాజధానిని కాపాడుకునేందుకు ఓటు అనే ఆయుధాన్ని వాడుకోని విజయవాడ అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి తనను ఎమ్మెల్యేగా, కేశినేని చిన్నిని ఎం.పిగా గెలిపించాలని కోరారు.జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం ప్రజలంతా గద్దె రామ్మోహన్ కు ఓటు వేసేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. జగన్కు ఓటు వేసిన పాపానికి ప్రజలు పశ్చాత్తాపంతో ఉన్నాం న్నారు. గద్దె రామ్మోహన్ 15 సంవత్సరాల నుంచి కులమతాలకు అతీతంగా నియోజక వర్గం ప్రజలకు అండగా ఉంటున్న గద్దెను గెలిపిచించాలని, అలాగే ఎం.పిగా చిన్నిని గెలిపించాలని అమ్మిశెట్టి వాసు కోరారు. వైకాపా పార్టీ నుంచి పోటీ చేస్తున్న అవినాష్కు ఓటు వేస్తే రౌడీయిజం పెరిగిపోతుందని, కృష్ణలంకను గంజాయి ప్రాంతంగా మార్చిన అవినాష్కు ఓట్లు వేయబోమని ప్రజలే చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గాదిరెడ్డి అమ్ములు, సింగంశెట్టి రమేష్, పఠాన్ హయాత్ఖాన్, సెట్టు శ్రీనివాస్, నిమ్మల హేమ, కేతినేని శ్రావణి, గౌస్ తదితరులు ఉన్నారు.

## నవ సమాజాన్ని నిర్మించే కీలక బాధ్యత ఉపాధ్యాయులదే!

- 16 నెలల అధికారాన్ని వదులుకొని మీ ముందుకు వచ్చా. ఆశీర్వదించి, దీవించండి - కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
- చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మెగా డీఎస్సీ

**నెల్లూరు (చైతన్యరథం):** నేడు నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండెంట్స్ మరియు టీచర్స్ వందలాదిమంది నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కలసి, సంఘీభావం తెలియజేసారు. కోటంరెడ్డి మాట్లాడుతూ.. చంద్ర బాబు నాయుడుముఖ్యమంత్రి కాగానే మెగా డీఎస్సీ ని నిర్వహి స్తామని మాట ఇచ్చారని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు నవ సమాజాన్ని నిర్మించే నిర్మాత అని అలాంటివారిపట్ల ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలుగు దేశం ప్రభుత్వం వస్తే సంక్షేమంతో పాటు అభివృద్ధి జరుగుతుందని సుదీర్ఘ అను భవం కలిగిన చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి ని చేసుకోవ లసిన అవసరం ఉందన్నారు. నేను నా కుటుంబం మొత్తం నెల్లూ రు రూరల్ ప్రజల్నే నమ్ముకొని ఉన్నామని గుర్తు చేశారు.నిరంతరం



ప్రజాసమస్యల పరిష్కారం కోసం నా శక్తికి మించి కృషి చేశా. మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడూ 24x7 నెల్లూరు రూరల్ లోనే ప్రజలకు అందుబాటులో ఉంటాడని తెలియజేశారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించండని నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండెంట్స్ మరియు టీచర్లు పాల్గొన్నారు.



కూడేరు మండల పరిధి ముద్దలాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే కేంద్ర సహకారం అవసరం అందు కోసమే కేంద్రంలో ఉన్నటివంటి బిజెపి ప్రభుత్వంతో తెలుగుదేశం జతకట్టాల్సి వచ్చిందని తెలిపారు.



## ఒకే ఓవర్లో 4,4,6,4,6,6

ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ జేక్ ఫ్రెజర్-మెక్‌గుర్క్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. 6 బంతుల్లో 6 బౌండరీలు బాది 30 పరుగులు పిండుకున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో జేక్ ఫ్రెజర్-మెక్‌గుర్క్ ఈ ఫీట్ సాధించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్ వాషింగ్టన్ సుందర్ వేసిన మూడో ఓవర్‌లో జేక్ ఫ్రెజర్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు.

ఈ ఓవర్‌లో 4, 4, 6, 4, 6, 6 తో ప్రతీ బంతిని బౌండరీకి తరలించాడు. అనంతరం కమిన్స్ బౌలింగ్‌లోనూ ధాటిగా ఆడిన జేక్ ఫ్రెజర్.. మయాంక్ మార్కండే వేసిన ఏడో ఓవర్‌లో సిక్స్ బాది 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేశాడు.

ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేసిన జేక్ ఫ్రెజర్.. ఈ సీజన్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డు నమోదు చేసిన ఆటగాడిగా నిలిచాడు. మయాంక్ మార్కండే బౌలింగ్‌లోనే క్యాచ్‌గా ఔట్‌గా వెనుదిరిగాడు.

# మళ్లీ గర్జించిన సన్‌రైజర్స్

### ఢిల్లీ క్యాపిటల్స్‌పై సూపర్ విక్టరీ - అరుణ్ జైట్లీ స్టేడియంలో రికార్డుల మోత



ఢిల్లీ: ఐపీఎల్‌లో అత్యధిక స్కోర్‌ను బద్దలు కొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి గర్జించింది. ఈసారి ఢిల్లీ క్యాపిటల్స్‌ను వణికిస్తూ సూపర్ విక్టరీ కొట్టింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్(89) విధ్వంసానికి షహబాజ్ అహ్మద్(59 నాటౌట్), అభిషేక్ శర్మ(46)ల మెరుపులు తోడయ్యాయి. ఈ ముగ్గురు ఢిల్లీ బౌలర్లను ఉతికేస్తూ బౌండరీ వర్షం కురిపించారు. దాంతో, మూడోసారి 250 ప్లస్ కొట్టిన కమిన్స్ సేన అనంతరం ఢిల్లీని 199 కట్టడి చేసింది. జేక్ ఫ్రేజర్(65), అభిషేక్ పొరెల్(42), పంత్(44)లు పోరాడినా కొండను కరిగించలేకపోయారు. నటరాజన్(4/19) కెరీర్ బెస్ట్ గణాంకాలు నమోదు చేయగా.. వరుసగా నాలుగో విజయంతో హైదరాబాద్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరింది.

పదిహేడో సీజన్‌లో ఆరెంజ్ ఆర్మీ కనీవినీ ఎరుగని రీతిలో చెలరేగుతోంది. అత్యధిక స్కోర్లతో రికార్డుల దుమ్ముదులుపుతూ ప్రత్యర్థులను వణికిస్తోంది. ఇప్పటికే రికార్డు స్కోర్‌తో ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరుల భరతం పట్టిన కమిన్స్ సేన ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తుగా ఓడించింది. 267 పరుగుల కొండంత లక్ష్యాన్ని ఛేదనలో పంత్ సేన 199 పరిమితమైంది. 67 పరుగులతో గెలుపొందిన కమిన్స్ సేన 10 పాయింట్లతో టేబుల్ టాప్ 2గా నిలిచింది.

#### ఫ్రేజర్ 15 బంతుల్లోనే అర్థ సెంచరీ

రికార్డు ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ తొలి ఓవర్లోనే షాక్ తగిలింది. నాలుగు బౌండరీలు బాదిన పృథ్వీ షా(16)ను సుందర్ ఔట్ చేశాడు. ఆ తర్వాతి ఓవర్‌లో భువనేశ్వర్ నకుల్ బాల్‌తో డేవిడ్ వార్నర్(1)ను బోల్తా కొట్టించాడు. 25 పరుగులకే రెండు వికెట్లు పడిన దశలో.. యువ కెరటం జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(65),అభిషేక్ పొరెల్(42)లు సిక్సర్ల మోత మోగించి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఈ క్రమంలోనే ఫ్రేజర్ 17వ సీజన్‌లో వేగవంతమైన హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. 15 బంతుల్లోనే యాభై బాదాడు. ఈ జోడీని మయాంక్ మార్కండే విడదీసి ఢిల్లీని కోలుకోలేని దెబ్బ కొట్టాడు. ఆ తర్వాత ట్రిస్టన్ స్టబ్స్(10) తక్కువకే వెనుదిరగగా.. టెయిలెండర్లతో కలిసి కెప్టెన్ రిషభ్ పంత్(44) పోరాడాడు.

#### పవర్ ప్లేలో రికార్డు

చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు బౌలర్లను ఉతికేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు ఈసారి ఢిల్లీ గడ్డపై సిక్సర్ల మోత మోగించారు. ఖతర్నాక్ క్లాసెన్(13) దంచకపోయినా.. ఓపెనర్లు ట్రావిస్ హెడ్(89), అభిషేక్ శర్మ(46)లు బంతి గమ్యం బౌండరీయే అన్నట్టు చెలరేగారు. ఈ ఇద్దరి వీరకొట్టుడుకు 3 ఓవర్లకే స్కోర్ 32.. ఆరు ఓవర్లకు 125.. ఇలా రాకెట్ వేగంతో పరుగులు తీసింది. దాంతో, కమిన్స్ సేన అలవోకగా 300 కొడుతుందని పించింది. అయితే.. పవర్ ప్లే తర్వాత కుల్దీప్ యాదవ్ తిప్పయడంతో స్కోర్ తగ్గినా.. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి(37), షెహబాజ్(59 నాటౌట్)లు ధనాధన్ ఆడి రెండొందలు దాటించారు. చివర్లో అబ్దుల్ సమద్(13) మెరుపులతో హైదరాబాద్ భారీ టార్గెట్ నిర్దేశించింది. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ (4/55)నాలుగు వికెట్లతో రాణించాడు.





## గుంటూరు కారం పాటకి.. యూట్యూబ్‌లో సరికొత్త రికార్డు

ఎవడు కొడితే దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో వాడే పండుగాడు. సూపర్ స్టార్ మహేష్ బాబు ఒక సినిమాలో ఈ డైలాగ్ చెప్తాడు. ఏ ముహూర్తాన చెప్పాడో గాని ఇప్పుడు మహేష్ సృష్టించే నయా రికార్డుల దెబ్బకి పాత రికార్డుల దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అవుతుంది.

మహేష్ వన్ మాన్ షో గుంటూరు కారం. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చి రికార్డు కలెక్షన్స్‌ని సృష్టించింది. ముఖ్యంగా సాంగ్స్ పెద్ద హిట్ అయ్యాయి. కుర్చీ మడత పెట్టి సాంగ్ అయితే భారీ స్థాయిలో రెస్పాన్స్‌ని అందుకుంది. వయసుతో సంబంధం లేకుండా అందరు థియేటర్స్‌లో ఒకటే గంతులు. పైగా ఆ సాంగ్‌కి సోషల్ మీడియాలో రీల్స్ కూడా రికార్డు స్థాయిలో వచ్చాయి. ఇక ఇప్పుడు ఈ సాంగ్ యూట్యూబ్‌లో సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. 200 మిలియన్ వ్యూస్ ల మైలురాయిని చేరుకుంది. ఈ విషయాన్ని ఆదిత్య మ్యూజిక్ కంపెనీ ఒక పోస్టర్ ద్వారా వెల్లడి చేసింది.

ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో మెయిన్ హైలెట్‌గా నిల్చింది. దీంతో మహేష్ ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు. మహేష్ అండ్ శ్రీలీల ఈ పాటలో పోటీ మరి డాన్స్ చేసారు.తమన్ సంగీత సారధ్యంలో తెరకెక్కగా శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీని అందించాడు. సాహితి, శ్రీ కృష్ణ లు ఆలపించారు. సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి ఈ పాటకి రచన చేసాడు.గుంటూరు కారాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పై రాధా కృష్ణ నిర్మించగా త్రివిక్రమ్ దర్శకత్వాన్ని వహించాడు.



## నా వ్యక్తిగత సిబ్బంది కారణంగా ఎన్నో అవకాశాలు కోల్పోయాను: చోప్రా

చాలా రోజుల తర్వాత 'అమర్ సింగ్ చంకీల'తో విజయాన్ని సొంతం చేసుకున్నారు బాలీవుడ్ హీరోయిన్ పరిణీతి చోప్రా. ఈ చిత్రం హిట్‌పై ఎంతో ఆనందంగా ఉందంటూ ఓ ఆంగ్లమీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తెలిపారు. అలాగే తన వ్యక్తిగత సిబ్బంది కారణంగా మంచి అవకాశాలు కోల్పోయినట్లు చెప్పారు.

"ప్రస్తుతం నాకున్న గుర్తింపు కంటే ఇంకా మంచి స్థానంలో ఉండాల్సిన దానిని. నేను ఎలాంటి పాత్రనైనా చేయగలను. కానీ, నా పీఆర్ కారణంగా ఎన్నో అవకాశాలు కోల్పోయాను. ప్రముఖులతో సంబంధాలను పెంచుకోలేకపోయాను. వాళ్ల ఫోన్లకు సమాధానం చెప్పలేకపోయా. పార్టీలకు, ఫంక్షన్లకు హాజరుకాలేదు. ప్రముఖుల ఇళ్లల్లో పార్టీలకు వెళ్లకపోవడం వల్ల అవకాశాలు రాలేదు. కొన్నిసార్లు అలాంటి సమావేశాల వల్ల కూడా మంచి ప్రాజెక్ట్ సంగతి తెలుస్తుంది. ప్రతీ అవకాశం అలానే వస్తుందని చెప్పడం నా ఉద్దేశం కాదు. కానీ, పార్టీల వల్ల కూడా మంచి సినిమాల్లో నటించే ఛాన్స్‌లు వస్తాయి. అందుకే మన టీమ్ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండాలి. అలా లేనందువల్లే నేను చాలా అవకాశాలు కోల్పోయాను. కాబట్టి.. ప్రతిభావంతులైన నటీనటులకు నేను ప్రతినిధిగా ఉండాలని కోరుకుంటున్నాను. వాళ్ల టాలెంట్‌కు తగిన అవకాశాలను ఇవ్వమని దర్శక నిర్మాతలను అడుగుతాను" అని చెప్పారు.

27 ఏళ్ల వయసులోనే హత్యకు గురైన ప్రముఖ పంజాబీ గాయకుడు అమర్‌సింగ్ చంకీల జీవితం ఆధారంగా 'అమర్‌సింగ్ చంకీల'ని ఇంతియాజ్ అలీ తెరకెక్కించారు. ఏఆర్ రెహమాన్ స్వరాలు అందించారు. దీనికోసం పరిణీతి దాదాపు 30కిలోల బరువు తగ్గారు. ఇందులో ఆమె ఓ పాట కూడా ఆలపించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రంపై ఇప్పటికే పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## మెగాస్టార్ చేతుల మీదుగా 'భజే వాయు వేగం' టీజర్ విడుదల

హీరో, విలన్‌గా అతి కొద్ది యంగ్ అండ్ టాలెంటెడ్ నటుల్లో కార్తికేయ కూడా ఒకడు. మరి తాను హీరోగా దర్శకుడు ప్రశాంత్ రెడ్డి చంద్రపు తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రమే "భజే వాయు వేగం". మరి ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్‌ని అయితే మెగాస్టార్ చిరంజీవి చేతులు మీదుగా రిలీజ్ చేయించారు.

ఈ టీజర్ మాత్రం మంచి రేసీగా ఒక పక్క సాలిడ్ యాక్షన్ తో పాటుగా మంచి ఎమోషన్స్ తో కూడా నిండి ఉన్నట్టు అనిపిస్తుంది. తన తండ్రి కోసం ఎంత దూరమైనా వెళ్లే యుకుడిగా కార్తికేయ కనిపిస్తున్నాడు. సాలిడ్ లుక్స్ తో యాక్షన్ పార్ట్ లో తాను అదరగొట్టాడు అలాగే తనికెళ్ళ భరణి పై ఎమోషనల్ ఎపిసోడ్ కూడా వర్క్ అయ్యేలా అనిపిస్తుంది.

ఇక ఈ టీజర్‌లో రాహుల్ టైసన్ కూడా కనిపిస్తున్నాడు. రథన్ స్కోర్ మాత్రం యాక్షన్ సీన్స్ వరకు టీజర్ లో చాలా యావరేజ్ గా ఉంది. ఆల్రెడీ విన్నట్టుగానే సలార్ స్కోర్ లైన్ కూడా గుర్తు రావచ్చు. ఇది ఫుల్ మూవీలో కరెక్ట్ చేసుకుంటే బెటర్. అలాగే ఆర్ డి రాజశేఖర్ విజువల్స్ బాగున్నాయి. అలాగే యూవీ కాన్సెప్ట్ నిర్మాణ విలువలు కూడా ఈ టీజర్‌లో బాగా కనిపిస్తున్నాయి.



# నన్ను తొలగించేందుకు చేతులు కలిపిన దేశ, విదేశాల్లోని శక్తిమంతులు



– ప్రధాని మోదీ ఆరోపణ

[illegible]

# కాంగ్రెస్ హయాంలోనే ఈడీ, సీబీఐ : కేంద్ర మంత్రి కౌంటర్



[illegible]

## 'రాజీ' రాజకీయాలు చేస్తున్న కేరళ ముఖ్యమంత్రి

– ప్రియాంకా గాంధీ ఫైర్



[illegible]

## కొనసాగుతున్న పంజాబ్ రైతుల ఆందోళన, 54 రైళ్లు రద్దు

[illegible]



# మోదీ స్థానంలో హేమాంగ్ జోషి

– అతి పిన్న వయస్సులో వడోదర నుండి పోటీ



[illegible]

# పాక్ క్షిపణి కార్యక్రమాలకు చైనా సాయం

## – ఆంక్షలు విధించిన అగ్రరాజ్యం

[illegible]

